7680

శ్రీ ఆంధ్ర సర్వస్వము

సచిత్ర మాస పత్రిక

సంపాదకుడు

పిడిది వేంకటరావు

AN ILLUSTRATED MONTHLY
TELUGU MAGAZINE PUBLISHED

To Depict Andhra Genius

మహావాక్యము

[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

—శ్రీ [illegible]

రాజమహేంద్రవరము

సంపుటము ౧ సంచిక ౧

మురళీధరుడు

[అప్పిళ్లైచక్రవర్తుల వెంకటరంగనాథస్వామిగారు]

సీ. ఘల్లుఘల్లని కాళ్ల • గజ్జెలందెలు మ్రోయ
మోవినూదెడు పిల్ల • గ్రోవివాని
కాంచనచేలంబు • గటిసీమ నొలయంగ
నోరగాస్తురపౌన్న • నొలుగువాని
పలువన్నెతలపూవు • బర్హిబర్హముగాగ
గారుమేఘముఛాయ • గలుగువాని
గురువిందముల పేరు • లురముతో నొరయంగ
నాలమందలలోన • నలరువాని

గీ. కోలచేగొని క్రేపుల • దోలువాని
నాలుబిడ్డలమరుపులు • గొలుపువాని
నెలమిచీమల బ్రోవంగ • దలచువాని
బాలుగోగోపగోపికా • లోలుకలతు

తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్యాగారు

[నారాయణవసము వకుళాభరణముగారు]

ఆనందావారి భాగవత భారత రామాయణాది వచనగ్రంథముల రచించినవారును, అనేక గ్రంథముల కు టీకలు వ్రాసి విమర్శించినవారు నగు శ్రీమాన్ తేవప్పెరుమాళ్లయ్యగారు తంజనగరం రంగనువ్వా రయ్యగారి కొమారులు. రంగమవ్వారయ్యగారు శతవృద్ధులు. వీరు నుమారు నూరు సంవత్సరములు జీవించియుండి 1932 సం॥ పరమపదించిరి. వీరి ము త్తాతగారు తంజనగర రాజాస్థానమందు గాయక విద్వాంసులుగ నుండిరి. వారిపేరు తేవప్పెరుమాళ్ల య్యగారు. వీరు సంగీతమందుగాక సంస్కృతద్రావి డాంధ్రములయందును గొప్ప విద్వాంసులు. వీరి కుమారులు అ నరసింగరయ్యగారు వారికొమారులు తేవ ప్పెరుమాళ్లయ్యగారు. ఈ తేవప్పెరుమాళ్లయ్యగారు మహా పాత్రులు. శతావధానులు. గొప్ప విద్వాంసులు. సంప్రదాయవిషయములు చక్కగ ప్రవచనజేయు వాగ్ధాటిగలవారలు. వీరు భక్తియోగము చక్కగ విమర్శించి చెప్పగలవారలు. అనేకులు వీరికి శిష్యులుగనుండిరి. తంజనగరమున వీరికి రాజపోషణ సరిపడక చెన్నపట్నము చేరిరి. పట్నమున చాలకాలము కుభామ్యభగవద్విషయప్రవచనములయందు గడపుచుండి రి. వ్యాఖ్యానంబు నకు విశేష మిచ్చినవీరి కొందరు శిష్యులు, జగ్గయ్యగారు, వీరికాలపువారలు. జగ్గయ్యగారి సమాధి చాకలపేటయం దున్నది. తేవప్పెరుమాళ్లయ్యగారి కుమారులు రంగరామానుజయ్యగారు. వీరు గొప్ప వ్యాపారముల జరుపుచుండిరి. వీరి భార్యపేరు శ్రీరం గమ్మ. ఈదంపతులకు దేవరాజ సుధీమణి అంగీరస నామసం॥ ఆనిమెల 18వ తేదీ దశమి ఆదివారము 29 .35 ఘడియలు అశ్వనీనక్షత్రమున జన్మించిరి. వీరే మొదటి సంతానము. అందుచే తల్లిదండ్రులు మిగుల గారాబముగా పెంచుచుండిరి. వీరి జన్మమందుమొ

	చం	రా	మా॰ శు బు॰ అం
	రాశి		గు
శ॰ ల	కే		

మా		చం బు	
	అంశ		రా
కే			ల
శు	అం	గు	శ

బిడ్డ సలక్షణ ప్రాప్తియుగను. నిండిన పాల బుగ్గలతోను సంతోషమును గల్పించు మనోహరరూపమును గలిగి యుండుటచే జానువారెల్లరు ప్రేమించుచుండిరి. వీరికి గారాబునామము చిన్నయ్య యని యు, వ్యవహారనామము తేపప్పెరుమాళ్లయ్య యనియు, దాస్యనామము దేవరాజసుధీమణి యని యు పేరిడిరి. అయిన వీరిని ఇంటియందును బంధువర్గముల యందును చిన్నయ్య యని పిలుచుచుండిరి. చిన్నయ్య బాల్యమున "నవవిద్యా విద్యాసాగర విహారసుజనోపకార తారహార డిండీరవిస్తారయశో విశారదులగు చిన్నయ్యసూరిగారి ద్వితీయ శిష్యులగు తేపప్పెరుమాళ్లయ్య (విశ్వగుణాదర్శ కారికలు) వద్ద కావ్యపాఠము, వ్యాకరణము పఠించిరి. మరియు మెట్రిక్యులేషను పదునాలవసంవత్సరమున గడచెరి F. A. చదువుచుండిరి. Junior course ముగిసినది. కుటుంబ ఛిద్రముల చేతను వివాహ సంబంధముల చేతను వీరికి విద్యాభంగము కలిగెను. వీరివాగలలో క్రొందఱు B.A. M.A. పరీక్షలకు జదువుచుండిరి వారు శతగోపయ్యగారు. రంగయ్యగారు. వెంకటరామయ్యగారు. వీరలు బడియందు చదువుచుండగా వారి పుస్తకములను దేవరాజసుధీమణిగారు తీసికొని చదువుచుండిరి. అంతట వ్యాకరణము రంగయ్య B.A గారికి ఉద్యోగమున పని కుదిరెను. వీరినిపుడు ఉత్తర ప్రత్యుత్తరములు పద్యములుగను శ్లోకములుగను వ్రాయుచుండినవి. వీరిపురీశయ్య, శర్మ జాలము, విషయము, చాల రసవంతముగను గంభీరముగను అలంకార యుక్తముగను యుండినవి. అయిన నా పద్యములు శ్లోకము లిపుడు దొఱకుట గష్టము. వానిని భాషాభిమానులు సేకరింపగలరని కోరెద.

దేవరాజసుధీమణిగారికి కొంత బధిరత్వము కల్గినందున సర్కారు ఉద్యోగముల నాసింపక వర్తక కొట్టులయందు ఉద్యోగమును సంపాదించుకొని కాలము గడపుచుండిరి. ఇటులుండ శతగోపయ్యగారు ఎం.ఏ పరీక్షకు జదువవలసి యుండెను. అపుడు వీరును తెనుఁగు యింగ్లీషు అరవము సంస్కృతము జదువుటకు మొదలిడిరి. అందు దేవరాజసుధీమణిగారు మిగుల పట్టుదలతో వ్యాకరణము, తర్కము, మీమాంసమును చదివి ముగించిరి. భగవద్గీత విశేషార్థములతోను విపులార్థములతోను వ్రాయ యానందా వారి స్నేహము గలిగెను. అది మొదలు దేవరాజసుధీమణిగారు శతకములు, కావ్యములు భాగవతము, భారతము మొదలగు శుద్ధగ్రంథముల పూర్వకవుల మార్గము ననుసరించి తిప్పలసరించుచుండిరి. పిమ్మట ఉపోద్ఘాతములను విమర్శలను వ్రాయ మొదలిడిరి. కవిజీవితముల వ్రాసిరి. రామాయణము భాగవతము వచనశైలిని వ్రాసి ముగించిరి. భారతమున కొన్ని పర్వముల వచనకావ్యముగ రచించిరి. వ్రాయవలసిన పర్వములు ఇంకను కొన్ని యున్నవి. వీరు ఒకప్పుడును పని చాల తక్కువ పైకమును గాని యాంధ్రభాషా ప్రకాశమునకు ధనము గడించుటకును లేసిరి. కొన్ని పద

వత్సరములు యానందావారి వద్ద మిగుల పట్టుదలతో పోషింపబడిరి. ఆనందావారును వీరిని మిగుల గౌరవించుచుండిరి. ఆయన ద్రవిడవిషయంబున ప్రాశస్త్యము కనిపెట్టిన రాజును, రాజాకలవగవియు యాచంద్రతారార్కము కీర్తి గడించుట సహజము. వీరి యంత్యదశయందు పరిషత్పత్రికా స్థానమున ప్రధాన పండితుడుగ ననేక గ్రంథములు పరిశోధించుచు ప్రముఖంబుగ నుండెను.

సూర్యారాయనిఘంటువొక్కటి కల్పించుటకై యాంధ్రభాషాభిమాన పరిషత్పత్రికా వారిని గౌరవ పండితబృందముతో నాయాస్థాన మలంకరించి గ్రంథంబు రచించుచుండిరి. కొంతవఱకు ముగిసినది. పిదప సంస్కృతపదముల వ్రాయుచుండిరి. ఇంకను వ్రాయవలసినది యుండెను. త్వరలో ముగియగలదు. పరవస్తు చిన్నయసూరిగారి విశ్వనిఘంటువు టీక ననుసరించి వ్రాయుచున్నామనియు ఆంధ్రనిఘంటువుల మార్గదాయకుండు చిన్నయసూరియే యనియు అతని మొదలిడినయందు కార్యము మహోఘమనియు ఇట్టి రాజాస్థానముల వారిచే నకార్యంబు సఫలీకృతంబు చేయగలరనియు జెప్పుచుండిరి. మఱియు వీరిక యందు కొంత వ్రాసి యున్నారనియు శిష్యిరి ఇవన్నియు త్వరలో వెలువడునని దలంచెదను. వీరు రచించిన గ్రంథములు.

1 భగవద్గీత అర్థసహితము.

2 వచన భాగవతము.

3 వచన రామాయణము.

4 వచన భారతము.

5 మను వసుచరిత్రములకును మఱియు ననేక ఉద్గ్రంథముల కుపోద్ఘాతములు.

6 నన్నెచోడుడు (జీవితము)

7 కర్ణచరిత్రము. అముద్రితము.


8 భాగవత, భారతము మొదలగు కావ్యముల యందలి వ్యాకరణసూత్రములు (శిథిలము)

9 సర్వదర్శన సంగ్రహము

10 చాటుపద్యములు, శ్లోకములు.

వీరికి ముగ్గురు భార్యలు మొదటిభార్య కొన్ని వత్సరములలో గతించెను. రెండవభార్యకు ముగ్గురు బిడ్డలు రామయ్య క్రిష్ణమ్మ, ఎతిరాజమ్మ. మూడవ భార్యకు రాజగోపాలయ్య రామతిలకమ్మ.

దేవరాజసుధీమణి



వీరి భాండాగారమున ననేక పుస్తకము లుండెను. అందు వ్రాతప్రతులు తాళపత్రగ్రంథములు యుండెను. వ్రాతప్రతులలో కాదంబరి యను నొక వచనయుక్తమైన యాంధ్రగ్రంథము. అది సూరిగారిది యని వదంతి. సూరిగారి భావమఱది యగు సారా ... అహోబిలయ్యగారు చిన్నయ్యగారికిచ్చినట్లుగ ఇంటియందలి వృద్ధులు జెప్పుచున్నారు. వ్రాతప్రతియందు ఎవరి సంతకము లేదు. మఱియు నిది పూర్వభాగము. దీనిని కొందఱు కేశవయ్యగారిదనియు, కసాలపాటి రంగయ్యగారిదనియు, రామానుజశర్మగారిదనియు జెప్పుచున్నారు. విచారించిన నిజము తేలును.

కైకృతచంద్రిక. ఇట్టి తాళపత్రగ్రంథము. మంచక్ష వాసుదేవకృతవిరచితము. ఇందు-కారికలు-వృత్తి యున్నది. ఇదియును వారి గారి భాండాగారపుపుస్తకమే.

వేదాంత దేశికకృతపాదుకా సహస్రము మొదలగునవి చేసిన యొక తాళపుస్తకము యున్నది.

వీరి కవనరచన మిగుల సొంపు. అచ్చతెనుగు పదములు సంస్కృతపదములు కలసి మెలసి యుండును. విషయ మనోహరము. అలంకారయుక్తము-పద్యములు మృదుమధుర రసాలంకారములతో వీను లుట్టిపడు మందును సుమారు వందపద్యములు శ్లోకాలు సేకరించి వ్రాయబడియున్నవి. ముందుసంచికల దాదుదు- వారి సామర్థ్యాతిశయ నేను వ్రాసినపద్యములు.

కం. తంజనగర మిలుపేరిట
రంజిల్లెను దేవరాజ రత్నముసభలన్
పుంజితకవితన్ జెప్పుచు
సంజీవనముగను తెలుగ సద్వైష్ణవుడై

కం. చన్నపురవర కవీశ్వర
సన్నుతికిన్ బాత్రుఁడగుచు సద్వైష్ణవ గో
ష్ఠిన్నాగడి శేషప్పెరుమాళ్
చిన్నయసద్వైష్ణవులకు చింతామణియై

సీ. ఎవ్వానివక్త్రంబు వీణాస్థివారల
గుణములకలిచే మురుగపలిచె
ఎవ్వానివక్త్రంబు నీయాంధ్రమండలి
సోదరబృందంబు ప్రోత్కఁజేసె
ఎవ్వానివక్త్రంబు వీయాంధ్రభాషాని
కవులకు కావ్యములఁ గప్పియుంచె
ఎవ్వానివక్త్రంబు శ్రీయాంధ్రలోకంబు
చింతలనొందంగ జేసియుంచె
అట్టిసూర్యుఁడు దేవరాజాహ్వయుండు
మనలవీడుచు వేగ సామాన్యుఁడిపుడు
శుద్ధసత్వంబుజేరుచు శుద్ధుఁడగుచు
నిత్యసుఖముల బొందుచు నిజుడయ్యె

గీ. వరనియాత్మయు నెప్పు దానంత మొందన
మనము నిచ్చట జననికి మంగళంబు
పాడిబంపుట యుక్తంబు బరగమనకు
వరనిర్యాణక దలకట్టి యలరరయ్య

సీ. తెనుఁగొజ్జలెల్లరు తెలివితో దలయూప
మిసిమిపసనుగూర్చి మెఱుఁగుపెట్టి
వసజరచనలందు వర్థిల్లఁ గావించి
గ్రంథరత్నంబుల గట్టులేక
చిత్తావిగురిత్త నేర్పుతో రచియించి
కవులకాంతికి బాయగట్టజెలిపి
దేవరాజంబు నా ధీరుబు గొనియాడ
రాజసభలకెక్కి రచనగాంచి

గీ. సూర్యనారాయణీయము సుప్రకమున
నాంధ్రజగమున. కర్పింప నాస్థతోప
దీక్షపీఠికాపుర వరాద్యత్సభను
నగ్రగణ్యత గాంచి. సమగ్రకరిమ

భారతాంబిక

[సత్యవ్రోలు అప్పారావుగారు]

ఉ. శ్రీకర మై, మునీంద్రకుల శేఖర మై, సకలాగమాంబుర
త్నాకర మై, కళాకమలవన్యసుగంధపరాగరాగశో
భాకర మై, వివేకగుణపాదపవిగ్రహసత్యశాదప
ప్రాకర మైన నిన్గొలిచి ధన్యుఁడ నయ్యెద భారతాంబికా. ౧

చ. వలిమల నీకిరీట మఁట వాలుచెఱంగఁట గంగ, వింధ్యనీ
మొల విలకిల్లుకాంచి యఁట, మూత్రైపుకే దటు సింధు, బ్రహ్మపు

శ్రీ లలితపుష్పవనాల నొప్పు దిన్నెపు బీడు టంట లంక యిట్టివి
సలలితశోభలం బొగడఁ జాలినవాఁడె భారతాంబికా. ౨

ఉ. వాఁడవి గల్గి వృక్ష మనువాఙ్మయకంఠను లేక పల్కులం
దూచిన యట్లు, కన్గనఁ గో వెనుకట్లు, రచింతు భావముల్
జూచిన మేము మే లనఁదు సౌఖ్య రసజ్ఞుఁడు, దుష్టుఁ డార్యులోఁ
నేచిన యాగ్రహాంబు వివాయుఁ దూరంబు భా. ౩

ఉ. సరసము లైన కావ్యములు సంస్కృతభాష రచించి మించి కు
స్థితర మైనకీర్తి ఘనవస్తుల నిల్పి యశంబు గన్గని
వరనుతు లైనవ్యాసముని వల్లభుఁ డాదిగఁ గల్గు సత్కవీ
శ్వరులమహానుభావులను సన్నుతిఁ జేతుము భా. ౪

ఉ. వన్నెయొ భట్టుఁ దిక్కనను వాసిఁ సోమని శంభుదాసుఁ బో
తన్న హుళక్కిభాస్కరు ఎర్రన్న మంచన రామినాటి తి
మ్మన్న ననంతు భీమకవి శ్రీనాథుఁ డాదిగ సత్కవీశులం
గన్నపురంధ్రి నిన్నొకతెఁ గాఁ దరమౌనటె భా. ౫

చ. మతములు పెక్కు లుండిరిను మత్సర మేమియు లేక పర్వసం
తతి యన లెక్కమీఱిరిను తామస మించుక లేక హాయిగా
బ్రతుకుము మా మనప్రజలు బట్టున తిండికి నీవు దూరమై
మతి చెడి వైరముల్ బలిసి క్రమ్ముట యేలకొ భా. ౬

ఉ. అపరదేశవర్తులు లనాంగ్లులు నీదరిఁ జేరి ధీయులై
నీపదపద్మము ల్గొలిచి నిత్యము నిన్ స్మరియించి భక్తి నీ
ప్రాపు వహించి సంతతము భాగ్యము లందుచు నుండ నీసుతుల్
దాపున నుండి నిన్మఱచి దైన్యముఁ జెందిరి భా. ౭

చ. కనకము వెండి రాగియును గల్గి, సరస్సులు దీర్ఘికల్ మహా
వనములు పర్వతంబులును వాహిను లెన్నియొ గల్గి, సంతతం
బును దినఁ దిండి లేక మొలఁ బాతఁ గోచియు లేక నీసుతుల్
ఘనతరకాటకానలుల గాసిలు టేలకొ భా. ౮

ఉ. కాలములోనఁ జిక్కి తిమచావు నిజం బని లోఁ దలంచి యే
శీలము గాటిపోవుగతి లే దని తెంపు వహించి గోజనం
జాలముఁ జేసి యొక్కటయి గాలము నెత్తె కపోతసంతతుల్
వాలెము కష్టముల్ బడెదవా రటు సేయరె భా. ౯

చ. కలహపుగ దేవామస్థిరము, దాన వెలింగెదుజీవ మెన్నఁ జం
చల మటుగాన జౌవనము శాశ్వతమం చని వమ్మి స్వజనుల్
కలహము మాని శాంతమున గాఢ్యముఁ దీర్చఁగ దాని, సంఘమున్
బలముగఁ జేసి దోసములఁ బాపఁ దలంతురు భారతాంబికా ౧౦

అసహాయోద్యమ ఫలితములు

[మురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి. ఎల్.]

అసహాయోద్యమ మందలి యంశములను బూర్ణముగా గ్రహించి వాని నాచరించు మహాపురుషులకుఁ బ్రత్యేకముగాఁ బ్రకృతోద్యమ మందలి విశేషములు వివరింపనవసరమే యుండదు. ఈ యుద్యమ మత్యున్నత్య దశయందుఁడిన కాలమందు సకలజనుల నోట నీ విషయము స్ఫురించుచుండెను. వారీ యుద్యమము ద్వారా స్వరాజ్యము తప్పక సిద్ధించునని విశ్వసించి యుండిరి. కాని గాంధీ కారాగృహ నివాసము చేయు సమయమున నాయకుఁడులేని సైన్యము రీతి దేశమందు మతభేదములు విశేషమై యైకమత్యము నశించి యుత్సాహము నిశ్శేషముఁ దావిచ్చి దినదినము క్షీణదశకు రాఁజొచ్చెను. బహిష్కరింపఁబడిన వస్తువులన్నియు గ్రాహ్యము లయ్యెను. నేఁ డిట్లాచరించు జనులును, బూర్వమునుండియు నుద్యమ ప్రతిపక్షు లయినవారును సహాయనిరాకరణోద్యమము నశించినదయినది; అని వాక్రుచ్చుచున్నారు, అట్టివారికొఱకే యీవ్యాసమందలి యంశముల వ్రాయుచున్నాను.

స్వరాజ్యము మనకొక సంవత్సరము లోపల చేకూరలేదు. నిజమే. కాని యది స్థాపనాచార్యుల తప్పుకాదు. చేయవలసిన కార్యములఁ జను లొనర్పక పోయిన నాయకుని దోషమెట్లగును? ఈ కారణము చేత నుద్యమము చచ్చినదని యనవచ్చును. కాని యితరాంశములందుఁ బూర్వము మృత్యప్రాయమైన వారియందు జీవకళ యుద్భవించినది. ఈయుద్యమమే లేకుండిన మన నేటిస్థితి యింకెన్ని సంవత్సరములకుఁ బ్రాప్తించియుండునో యూహింపఁ శక్యము కాదు. "బహిష్కరింపఁబడిన వస్తువులు యథాప్రకారము జరుగుచున్నవి కదా. ఇందు మీరేమిచేసితిరి" అను ప్రశ్నకు గాంధీగారే సమాధానమిచ్చిరి. "పూర్ణ బహిష్కారము కాకున్నను దీని ప్రతిభ, గౌరవము నశించినది" అని వారు తెలిపిరి. ఇదియే మనకుఁ గావలసినది. ఎప్పుడు ప్రతిష్ఠ (Prestige) [illegible]

నశించునో యప్పుడే యావస్తువుయొక్క క్షీణదశ ప్రాప్తించిన దని యెన్నవలయును.

ఈ యుద్యమమునకుఁ బూర్వము సర్కారు కార్యములను విమర్శింపవలయునన్న తిలకు వంటి వారికే భీతికలుగుచుండెను. కాని గాంధీ మద్రాసు వీధిలో "ఈప్రభుత్వము దుష్టమైనది, అన్యాయమైనది, నీతిబాహ్యమైనది, సైతానుసంబంధమైనది" అని సింహనాదము చేసినప్పటినుండియు ఫిరంగీనీడలోఁ జిన్న చిన్న తుపాకీలు ప్రేల నారంభించెను. పూర్వము ప్రభుత్వద్రోహకార్యమన్న భీతికాని గాంధీకది ప్రీతికరమైనది. ఇటులే తిలకుఁడు తన విచారణ సమయమందుఁ జెప్పుచు "మరల నన్నిపుడు వదలిన నా ప్రజలకుఁ బ్రభుత్వముపై తిరుగుబాటు నే బోధించెదను" అని పలికెను. ఇదియే తిలకుగారికిని గాంధీగారికినున్న భేదము తిలకుశివాజీ కథ సాధారణము చేసికొని ప్రభుత్వముపై విమర్శన చేయఁదొడఁగెను. గాంధీ కట్టి కథలు పనికిరావు. తేటతెల్లమైన మాటలతో తన యభిప్రాయమును బ్రకటించువాఁడు. "శాంతిమైన ఖడ్గము చేతనే స్వరాజ్యము సంపాదింపుడు కాని అట్టి దసంభవము. కావున నా యసహాయోద్యమముద్వారా మీకు స్వరాజ్యము లభించును" అని గాంధీవలె మున్నెవ్వరు చెప్పిరి. తిలకును విచారించి శిక్షించిన తతి వకీలుఁడు "నే నపరాధిని గాను" అని వాదించెను. "నేను మీచట్టముల ప్రకారము నేరస్థుఁడను" అని గాంధీ పలికెను.

తిలకు కాలమునకు, గాంధీ కాలమునకును గల భేద మింకొకటి కలదు. తిలకు కాలమునఁ దిలకే జెలునకుఁ బోవు మార్గమును గనిపెట్టెను. కాని గాంధీ సామాన్యులకును కారాగృహ మార్గమును జూపించెను. కారాగృహమన్నఁ బోఁ సామాన్యుఁ నడలుభీతి. అట్టిది చక్రవర్తిగారి భోజనశాలని మహాత్ము లుపదేశించిరి.

కావున నీ [illegible]

పోవుటలేదని వారు గుర్తెఱింగిరి. వదలిపెట్టబడుచున్న ఖయిదీలు నేరస్థులు గాంధీకాలమునఁ గాక మఱెందుఁ గంటిమి. శాసనమునకుఁ బూర్వము ప్రభుత్వము మనలఁగష్టపెట్టిన "మీరు చేయు కార్య మన్యాయము. మేము దాని నేమాత్ర మొప్పుకొనము" అని తీవ్రముగా నుపన్యాసములిచ్చి యుండెడికిఁబోవుచుండిరి. ఇట్టి మంత్రములకు మాయికి కాలము రాలేదని తెలిసి మహాత్మగాంధీ సత్యాగ్రహమను నూతనాస్త్రమును, తనచేతఁ గనిపెట్టబడినదానిని మన కనుగ్రహించెను. ఈ యస్త్రప్రయోగము చేతనే పంజాబులో జరిగిన అనేక దుర్మార్గములకుఁ బ్రతిపక్షులపై జయమును, గీర్తియు, సర్వతోముఖప్రకాశమును, గూర్చుటకుఁ గలిగెను. దీని సహాయముచేతనే సిక్కుల పోరాటమందలి సాఫల్యము జగత్ప్రసిద్ధమైనదయ్యెను. (గాంధీ యనినట్లు) ఈ సుందరమగు నస్త్రమే నేడు హైందవులచేఁ బ్రయోగింపఁ బడుచున్నది. అఖిలభారతమునకు స్వరాజ్యము రానీ రాకపోనీ మనభూమియందుఁ బ్రభుత్వముచేతఁ గాని స్వకీయజనులచేతఁ గాని సంఘమునకిచ్చుటనెడు నపకారమయ్యె నేరకుండ మే సత్యాగ్రహాస్త్రము మనకొసఁగెను.

ఆర్థికస్థితియందును మనకు విశేషలాభము కలిగినది. విదేశవస్త్ర బహిష్కారముచే మన బీదసాదలకు జీవనాధారము కలుగుచున్నది. ఇంతియ కాక హిందూస్థాన వ్యాపారముపై పూర్ణముగ నాధారపడియుండిన విదేశములు నష్టమొందుచున్నవి. వస్త్రబహిష్కారము విశేషముగ నుండినప్పు డింగ్లండులో ననేక యంత్రశాలలు మూయఁబడెనని వినుచుంటిమి. అయితే గాంధీగారి యుద్దేశము పరదేశములకు నష్టమును గలిగించుటకాదు. స్వదేశలాభమె వారియభిలాష. క్రైస్తవప్రచారము కొంతవఱకు విఫలముగా లేదన్నను. వారిమూలమున దేశమందు మతజీవనకాంక్ష ప్రబలుచున్నది. పూర్వమింగ్లీషు దేశమునుండే యధికులు వారు నేడు దేశీయపద్ధతికి దిగివచ్చుచున్నారు. ప్రాకినటి కోటలను మరల గ్రామములందు దేవళ్ల [illegible]

లు బట్టలు కట్టిన వారిని మోటువారనుచుండిరి. సన్నని వస్త్రములపై శరీరకాంతులు చిందులాడునట్లుగాఁ దేశకర్గైన బట్టల నిరంతరము కట్టుచుండిన యుబలలను, ధనికులను, మోటువారినిగాఁ జేసిన యుపాధి గాంధియే కదా!

గాంధీ యుద్యమమునకు అస్పృశ్యతా దోషనివారణము ముఖ్యస్తంభము. "ఈ విషయమై గాంధీ చేసినదేమున్నది. మేమిన్నిరోజు సంవత్సరములకుఁ బూర్వమే, దీని నిర్మూలనోపాయముల నాలోచించి యుంటిమి" అని బ్రహ్మసమాజము వారు తగవులాడుచున్నారు. వారాలోచించినది నిజమే. కాని యొప్పుకొనియు గాంధీ నిది ముఖ్యముగాఁ బ్రకటింపవలయును. ఈ పదేశములకుఁ బూర్వమునుండియే యొక పంచమ బాలికను మహాత్ముఁడు తనయింటనే పెంచుచున్నారు. వీరి యుద్యమస్థాపనానంతరము నుండియే యనేక ప్రదేశములలోఁ బంచములను బావులందు నీటిని చేదికొనిపోనిచ్చుచున్నారు. పూర్వమీ ప్రసంగమును జేయువారే లేకుండిరి. కొందఱు అంటరానివారిని నోరెత్తనీకుండిరి. నేఁడాంధ్రదేశమందును, బెంగాలునందును, ఉత్తరహిందూస్థానరాష్ట్రములందును, బ్రాహ్మణ పరాయణులైన పండితులే యస్పృశ్యనివారణార్థమై బోధించుచున్నారు. స్వరాజ్యప్రాప్తి లేకున్నను, నీచలు పాకట్టుకొనిపోయిన హిందూసంఘమునకు, నూతనతేజమును, బూర్వస్నేహమును సంఘటింపఁగలదు.

పైఁజెప్పిన యీ నానాత్మోన్నతములు మన దేశమునకు సంభవించినవి. అయితే యీ యుద్యమమువలనఁ బ్రపంచమున కేమిలాభము? పాశ్చాత్యదేశములందును, ఇటలీవంటి రాజ్యములకు స్వాతంత్ర్యము లభించుటకు మున్ను మాజినీవంటి నాయకులచే యుద్ధములు సాగింపఁబడెను. కాని యిట్టి యుద్యమముల మూలమున నాదేశములకే లాభము కలిగెను. గాని ప్రపంచమునకుఁ గలుగలేదు. ఈ సహాయ నిరాకరణ మట్టిది కాదు. భగవద్గీతయందు బోధింపఁబడిన "లోకసంగ్రహము" దీనివలన సాధింపఁబడును. ఇప్ప

ముమును, సత్యమస్థాపనాచార్యుల విషయములను స్వయముగ తెలిసికొనుటకై ప్రపంచముయొక్క నలుదిక్కుల నుండి లోకులు వచ్చుచున్నారు. ఎన్ని దేశముల కవులు యశస్కర గ్రంథముల వ్రాయుచున్నారు. అమెరికాలో హైనెస్ హోమ్స్ వంటి వారును, ఫ్రాన్సులో రొమేన్ రోలెండు వంటి వారును, ఇంగ్లాండు, జర్మనీ మున్నగు దేశము లందలి మహాపురుషులును, ప్రపంచమందలి క్రైస్తవ సద్భక్తులును, 'మా క్రీస్తు దేవుఁడే మాకు స్ఫురించుచున్నాఁడని" గాంధీనిగూర్చి చెప్పుచున్నారు. "నేను చెప్పినట్లు లాచరించినఁ బ్రపంచములో నిక ముందు యుద్ధము లుండవని" గాంధీ యొక్క నవీనాంశమును ప్రపంచమునకు విల్లసించెను.

ఏలనన, అహింసాప్రధానమైన యుద్యమమును హింసింపఁబడిన వారందఱాచరించినఁ బ్రపంచమందు ఘోరయుద్ధము లెట్లు సంభవించును? అప్పుడే స్వాతంత్ర్యదేశమైన జర్మనీ ఫ్రాన్సుపై వారికో అపకారము ప్రారంభించియున్నది. ఇంతియు కాక జపాను దేశమువారు మన దేశీయనాయకుల బుద్ధి ప్రాణము వదలుచున్నారు. అమెరికనులు జపానీయులకు స్వాతంత్ర్యపు హక్కులను దీనికైమట మాంసలోకము కంటె యెక్కువ నపరాధ మని మనవారు చెప్పిరి. ఇట్లు లోకసంగ్రహమునకు దినదినము వృద్ధియగుచున్నది.

ఈవిధముగ లోకము వంశమును మార్చుచున్న నీ మహాత్ముని హోమ్స్ "పురుషోత్తముఁడు" అని సంబోధించెను. లోకమంతయును నీవ బోధలచేతనే సంచలనము కలిగించు మహనీయులయిదుగా వచ్చెదరు. ఇట్టి సంచలనమునకుఁ గారణ మేమి? గాంధీ జీవితము నిష్కళంకమైనది. వాక్కు సత్యముతోఁ గూడినది. తలంపులు పవిత్రములైనవి. కార్యములు పరార్థములైనవి. ఇతరరాజుల ముద్రలు (నాణెములు) వెండి బంగారు నాణెములపై నుండును గాని మహాత్మా గాంధీజీ ముద్ర మానవహృదయములపై చెల్లుచున్నది.

మృత్యుగానము

[బుద్ధవరపు పట్టాభిరామయ్యగారు]

౧

కలుషిత ప్రేమ లోకంబుల నుంచి
తెలుపఁజేల్చెదు కడు తీవ్రముగను
విలయ లక్షణములు పృథివిలో వెలసె
కోకిలా! కోకిలా! కూలవె నీవు!
పాలసంద్రంబులో బడ బోవలంబు
వివధరంబుల కోర్ల పీయూష రసము
చీపురు పుల్లలో చేపటూఁ గలదు
కోకిలా! కోకిలా! గుణమేమి నీకు?
కుముద బాంధవు రాకఁ గోరె పద్మంబు
కమల మిత్రునిఁ గోరె కైరవ వితతి
చాంపేయమును జేరె షట్పదములు
కోకిలా! శుకమును గూడితె నీవు?

౨

మధుర ప్రమదావన మార్గంబునందు
సరస రసాలశాఖాగ్రమందు
కోకిలా! శుకముతో గుబ్బ తిలికలిసి
శాశ్వతం బేమని సన్నుతిసేడి
ధర్మ సుధర్మము కలఁగున నీకి
ఇహమే పరమ్ముగా నెంచుచు మదిని
ఆనందమునకంత మసలు లేదనెదు
వెఱ్ఱితలంపుల కిట్టివి గదవు!
ప్రకృతిధర్మంబును రవ్వంతఁ దలిసి
పాపంపు తలఁపుల బోలఁగఁ ద్రోతి
అజ్ఞాన పంకమున దడఁగి దక్కుండ
ఘుడియ కాలంబేని గడపుదు మీరు
గక్షితమార్గాను రక్తు లరగుదు
ధర్మ జలంబుల తమ చిత్తములను
ప్రక్షాళనము చేసి పరమేశు జూచి
విడువుదు ప్రాణముల్ విహగంబులార!
జరిగిన దదియేమొ జరిగెను గాని
జరుప నెంచినదింక జరుగదు ముందు
విహగ దంపతులార! విధివిధియున్న
వారున్న యట్టులే వసుధను గూలి
సరుగుచున్నారింక పశ్చాత్తాపమున
మరణింపుఁడీ మీరు మమకలు వీడి!
విపరీతమార్గము విడచి మీమీద
మాయా కెరటముల మాటున నుండి
పడితెదు మిమ్ముల ప్రకృతుల్ చేసి!

1 [భమిడిపాటి సూర్యనారాయణశాస్త్రిగారు]
2 [మహాభాష్యం సుబ్రహ్మణ్యశాస్త్రిగారు]

(౫ సంచికానుబంధము)

నాటకమునందలి యభినయము:—

సాత్త్వికాంగికాది చతుర్విధాభినయములతో గూడి రసాశ్రితమై ధీరోదాత్తాది నాయకావస్థానుసరణమగు కావ్యము నాటకమనఁబడును. ఇందభినయము ప్రధానము. నటుడు నిజహృద్గతక్రోధాది భావములను శరీరాది చేష్టామూలమున ప్రకటించుట యభినయ మనఁబడును. ఈయభినయమున కనేకగుణము ప్రధానము. తలిదండ్రులు తమ బిడ్డలయెడ ప్రేమ జూపుచు వారిని ముద్దాడుట, మూర్ధాఘ్రాణము చేయుట మున్నగు ప్రేమసూచకచేష్ట లభినయములు కానేరవు. అవి సహజములే. తలిదండ్రుల వేషమును కొందరును బిడ్డలవేషమును కొందరును ధరించి, ముద్దుగొనుట-మూర్ధాఘ్రాణము గావించుట మొదలగు ప్రేమసూచక చేష్టితము లభినయమనఁబడు. సహజశృంగారాది రసాశ్రయప్రసంగాంతర్గతక్రోధాది భావముల ముఖ-హస్త-నేత్రాదులచేఁ బ్రకటించుటయే యభినయము. ఈయభినయము నాంగిక--వాచిక--ఆహార్య--సాత్త్వికములను నాలుగు విధములుగ భరత మహాముని విభజించియున్నాడు. అందు నేత్ర--ముఖ--హస్త--పాదాదికముల వ్యాపారము వలన మనోభావముల బ్రకటించుట యాంగికాభినయ మనఁబడు. క్రోధ--ప్రేమ--విషాదాది మనోవ్యాపార భేదముల యందొక్కొక్క భావమును బ్రకటించుటకు నొక్కొక విధముగ నేత్ర—ముఖ--హస్త—పాదాద్యవయవముల వివిధవికాస విన్యాసాదులచేఁ బ్రకటితమగుచుండును. మనుజుని బాహ్యేంద్రియ వ్యాపారమును బట్టి యతని మనోగతభావములఁ దెలిసికొనవచ్చును. నటులీ శారీరక వ్యాపారములను చక్కఁగ ననుకరించిన గాని ద్రష్టలకానందము కలుగనేరదు. ఈయాంగిక వ్యాపారములు లోకానుసరణముగ బాలురకు-తరుణులకు—వృద్ధులకు--గొప్పవారికి సేవకులకు వివిధవలుగనుండవలెను. ఒకపురుషుఁడే యొక భావమును భిన్నవ్యక్తులయెడ గనపరచుచున్నపుడు భిన్నాభినయముల జూపవలెను. కళత్రప్రేమము-సోదరీప్రేమమును,-పుత్రప్రేమమును భిన్నమార్గముల జూపవలెను. గాని యొకేరీతిని జూపవీలులేదు. ఆంగికాభినయమును మూడువిధములుగ నాట్యశాస్త్రకారులు విభాగించియుండిరి. అవి శారీర—ముఖజ—చేష్టాకృతములని. ముఖముగాక యితరశరీరభాగముల చలనాదులచే జూపెడు నభినయమును శారీరమనియు—ముఖాంగములచే గనపరచు నది ముఖజాభినయమనియు--క్రియారూపముగ గావించునది చేష్టాకృతమనియు మూవిధముల బలుకుదురు. ఇందు ముఖరాగాన్వితాభినయమే శ్రేష్ఠమైనదని చెప్పఁబడియున్నది.

శ్లో. శాఖాంగోపాంగసంయుక్తః-కృతోప్యభినయశ్శుభః-ముఖరాగ విహీనస్తు-నైవశోభాన్వితో భవేత్ శరీరాభినయోల్పోపి--ముఖరాగసమన్వితః-ద్విగుణాంలభతే శోభాం-రాత్రావివదివాకరః. తయ నాభినయోపిశ్యా---నానాభావరసస్ఫుటః-ముఖరాగాన్వితో యస్మిన్నాట్యస్య ప్రతిష్ఠితం.

సాంగోపాంగమైన శాఖాభినయమున నాంగికాభినయము చక్కఁగ బ్రదర్శింపఁబడియున్నను ముఖరాగములేనిచో శోభించదు. శారీరాభినయమత్యల్పమైనను ముఖరాగశోభితమగు ముఖజాభినయమున్నయెడల రాత్రిపూట చంద్రునివలె మిగుల శోభించును. నేత్రాభినయము ముఖరాగయుక్తమగునో సకలభావములను రసములను వ్యక్తీకరింపగలదు. కావుననే నాట్యము దీనియందు నిలువఁబడినది. ముఖరాగము స్వాభావికము-ప్రసన్నము-రక్తము-శ్యామము నని నాల్గువిధముల నున్నది. మధ్యస్థాదిభావముల స్వాభావికమును,

అద్భుత-హాస్య-శృంగారములకు ప్రసన్నముఖము, వీర, రౌద్ర-కరుణ-మదాదికముల రక్తముఖము-భయానక-బీభత్సములకు శ్యామముఖము నకు ముఖరాగము నుపయోగించవలెనని భరతాచార్యమతము. ఆంగికాభినయము మరల రెండువిధములుగ విభజింపఁబడినది. ఆంగికమనియు--ముఖాంగికమనియు, శిరస్సు-హస్తములు-ఉరము-పార్శ్వము-కటి-పాదములు ననునవి యంగములు--నేత్ర-భ్రూ--నాస--అధర--కపోల--చుబుకములు-పాంగములు. బాహువులు-వీపు-కడుపు-ఒడలు-పిక్కలు-మణికట్లు ప్రత్యంగము లనఁబడుచున్నవి. మోకాళ్ళు--మోచేతులు కూడ నిందు జేరుచున్నవి. ఇందొక్కొక్క యంగవలన భేదములను నాట్యగ్రంథకారులును---నభినయ శాస్త్రవేత్తలును విస్తారముగ వర్ణించియున్నారు. ఇవి గాక పతాకాదిహస్తములు మూఁడువందలకంటె నధికముగ నున్నవి. యీహస్తము లొక్కొక విషయమున నొక్కొక హస్తము పయోగింప విధింపఁబడి యున్నది. కేవల నియమమునే యనుసరించి యభినయించుచో ప్రేక్షకహృదయములకు సహజానందము కలిగింప నేరదు. నియమముల ననుసరించుచు నటుడు తన లోకజ్ఞానమును ననుకరణశక్తిని యుపయోగించుచు లోకవ్యవహారముల నభినయించు నెడల ద్రష్టజనహృదయ రంజకముగనుండును. అభినయనియమములను చెప్పిన పిమ్మట భరతాచార్యులవారు కూడ నిట్లు తెలిపియున్నారు.

శ్లో. యాని శాస్త్రాణియేధర్మా-యానిశిల్పానియాః క్రియాః లోకధర్మ ప్రవృత్తాని నాట్యమిత్యభిసంజ్ఞితం-నశక్యం హిలోకస్య స్థావరస్య చరస్య చ-శాస్త్రేణనియమంకర్తుం నానాచేష్టా, విధింప్రతి-నానాశీలాః ప్రకృతయః శీలే నాట్యం ప్రతిష్ఠితం-తస్మాల్లోకప్రమాణం హివిజ్ఞేయం నాట్యం ప్రయోక్తృభిః.

ఏశాస్త్రము లేధర్మము లేశిల్పము లేక్రియలు లోకధర్మము ననుసరించి యుండునో దాని నాట్యమందురు. స్థావరజంగమాత్మకమైనలోకముయొక్క చేష్టావిధుల నన్నిటిని శాస్త్రముచే నరికట్టుట సాధ్యము కాదు. ప్రకృతులు పెక్కుశీలములు గలవి. శీలమునందే నాట్యము నిల్చియున్నది. కావున నాట్యమునకు లోకమే ప్రమాణమని నాటక ప్రవర్తకులు తెలిసికొనవలెను.

రవివర్మాది చిత్రకారులచే చిత్రితములగు రాధామాధవాది చిత్రరూపముఁ గాంచియును నిశ్చల ప్రచారమైన నవ్య సైన్మాఫు పటములను గాంచియును నభినయమును కొంతవరకు నేర్చుకొనవచ్చును. నిజమయిన యభినయము నేర్చుకొనదలంచినచో లోకమందలి జనుల యాచరణాదులను చక్కగ గుర్తించి వాని ననుకరించవలెను. తల్లి బిడ్డను ప్రేమతో బుజ్జగించు నెడల నామె ముఖవికాసాదు లెట్లుండునో-శోకసంతాపావస్థలలో నది యెట్లుమారుచుండునో చక్కగ గుర్తించి యనుకరించవలె ననినచో లోకములో నట్టి యాచరణముల బరిశీలించి వాని ననుకరించవలెను. గాని నటులగాంచినంతను నియమముల ననుసరించిన మాత్రమునను నది గ్రాహ్యము కానేరదు. కావున నాటకాభినయమున శాస్త్రజ్ఞానముకంటె లోకానుభవజ్ఞానమే యెక్కువ యుపయోగకారిగ గన్పట్టుచున్నది.

ఇట్లు శరీరావయవ విక్షేప విన్యాసాదులవలననే భావములను ప్రకటించుటయేగాక వాచకము వలన గూడ భావముల వెల్లడించవగును. ధ్వని, కాకు, విరామాది భేదములచే నొక వాక్యము బహువిధార్థ బోధకమగుచుండును. కావున పాత్రోచితముగను, ప్రసంగానుకూలముగను మాటలాడుచుండవలెను. నాటకము లోకవ్యవహార ప్రతిబింబము గావున పాత్రానుసరణముగ వారి భాష యుండవలెనని గీర్వాణనాటకకారుల మతము. శాంతక్రోధ రసము లొకదాని కొకటి యనుసరించు నెడల నొకేవాక్యమాయారసములలో భిన్నస్వరధ్వనియుక్తముగ నుచ్చరించవలెను. షేక్సుపియరను పాశ్చాత్య నాటకకర్త వ్రాసిన 'రోమియో జూలియట్' నాటకమున నంటోనీ యను వాడు బ్రూటను నధిక్షేపించుచు (Brutus is one honorable man) బ్రూటసు గౌరవనీయుఁడని ముమ్మారు పలికెను.

ప్రతిమారుడు భిన్నస్వరముతో నాయాంగ్లేయ వాక్యమును నుచ్చరించిన గాని యందలి భావము సువ్యక్తము కానేరదు.

ఆహార్యాభినయమనగ నేపథ్యవిధానము. అనగా పాత్రధారులు తమ భూమికల కుచితములగు వస్త్రభూషాద్యలంకారముల ధరింపజేయుట. ఇందు ప్రదర్శిత నాటకవృత్తముతో సమకాలికులగు మానవుల వేషము వారి ధర్మాచారాలంకారాది జ్ఞానము నటుడు కలిగియుండవలెను. ప్రాచీనులకు బుక్—ప్రుస—కంచుకాదుల వస్త్రభూషణాది జ్ఞానము శాస్త్రోక్తముగ నుండవలెను. మరియు, రంగము నలంకరించు తెరలును—కొండలు, నదులు, మొదలగువానిని ప్రదర్శింపదగిన దృశ్యములు గూడ (Scenes) ఆహార్యాభినయ సంబంధములుగ నున్నవి.

సాత్త్వికభావముల నభినయించుట సాత్త్వికాభినయము. అవి స్వేద, స్తంభ, రోమాంచ, స్వరభేద, వేపథు, వైవర్ణ్య, అశ్రు, ప్రళయములను నెనిమిదియును సాత్త్విక భేదములు. ఇవియే సాత్త్వికభావములు, ఇతరుల సుఖదుఃఖములయెడ మనస్సునకు సానుభూతి కలిగిన గాని సాత్త్వికభావము లుత్పన్నములు కానేరవు నటుడు తానభినయించు భావమును తనలో స్వానుభవమునకు తెచ్చుకొనవలెను. లోకవృత్తముల బరికించవలెను. వాని ననుకరించవలెను. వానితో తాదాత్మ్యకముగ నుండవలెను. నటునకు ముఖ్యప్రవృత్తి యీ యనుకరణమే. అనుకరణశక్తి లేనివాడు, నటుడుగ నుండజాలడు. అందరు నటులును నన్నిరకముల ననుకరింపజాలరు ఒక్కొక్కనికి కొన్నికొన్ని రసముల ననుకరించు శక్తియే కలిగియుండును. కావుననే నటుడే రసము ననుకరించి యభినయింప గలుగునో వానికట్టి పాత్రములనే యొసగుచుండవలెను. లేనిచో శోభ కలుగనేరదు. గణికలయెడ వారి లీలయందును, స్త్రీపాత్రుల వలనను కేవలాంగికాభినయము గన్పట్టుచుండును. కేవలాంగికాభినయమాత్రకమగు నాటకము లెంతవరకు భావప్రకటనము గావింపగలవో కనిపెట్టుటకై దేశమునందొక ఫ్రెంచి విద్వాంసుడు నాటకముల మూకబోధకు వాడెను. సంగీతమునందును కేవలోపన్యాసములయందును వాచికాభినయమే ప్రధానముగ నుండును.

నాటకభేదములు:-

శ్లో॥ నాటకం—సప్రకరణం—భాణః ప్రహసనం—డిమః వ్యాయోగ—సమవకారౌ—వీథ్యంకేహామృగాదశ॥ నాటకము—ప్రకరణము—భాణము—ప్రహసనము—డిమము—వ్యాయోగము—సమవకారము—వీథి—అంకము—ఈహామృగము—అని దశవిధ నాటకములు గలవి. మరియును నాదినాటకము లాధికారిక—ప్రాసంగికములని ద్వివిధములు. ఉపనాటకములు కూడ పదునెనిమిది గలవు. పై దశవిధరూపక భేదములు వస్తు—నేతృ—రస—భేదములచేత గలుగుచున్నవి. వస్తువనగ కథ. ఇవి ప్రఖ్యాత—ఉత్పాద్య—మిశ్రభేదములచే మువ్విధములు—ఇతిహాసములు ప్రఖ్యాతములు—కవికల్పితము లుత్పాద్యములు—ఇతిహాస—కవికల్పిత సాంకర్యములు—మిశ్రములు—నేతయనగ కథానాయకుడు—ధీరోదాత్త—ధీరోద్ధత—ధీరలలిత—ధీరశాంతములని నాల్గు నాయకభేదములు గలవు. ఈ నలుగురు సర్వరసములకు సామాన్య నాయకులు, అనుకూల దక్షిణ, ధృష్ట, శఠ, నాయకులు నలువురును శృంగార నాయకులు, నాయకుడుగు. వారి కనుచరులు పీఠమర్దుడు, విటుడు, చేటుడు, విదూషకుడని నలువురుగ గలరు.

రసమనగ రత్యాది స్థాయీభావముల సభాస్తారుల ననుభవింపజేయునది యని వ్యుత్పత్తి. రస్యంత ఇతి రసాః అని శ్లో॥ శృంగారహాస్య కరుణా రౌద్ర, వీర, భయానకాః—బీభత్సాద్భుత, శాంతాశ్చ, రసాః పూర్వైరుదాహృతాః॥ శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము—వీరము—భయానకము—బీభత్సము, అద్భుతము, శాంతములని నవరసములు గలవు. ఈ రసములకు స్థాయీభావములు క్రమముగ రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమములని తొమ్మిది గలవు. ఇకపైని వివరింపబడు దశవిధరూపకముల లక్షణముల సుస్పష్టముగ తెలిపెదను.

1. నాటకమున నితివృత్తము ప్రఖ్యాతము. నాయకుఁడు ధీరోదాత్తుఁడు. శృంగార, వీరరసములు రెండిటిలో నేదేని యొకటి ప్రధానము. మిగిలిన రసము లప్రధానములు.

2. ప్రకరణమున నుత్పాద్య మితివృత్తము. నాయకుఁడు ధీరశాంతుఁడు. కేవలశృంగారరస ప్రధానముగ నుండును.

3. భాణమున నితివృత్త ముత్పాద్యము. ధూర్తవిటుఁడు, నాయకుఁడు. శృంగార, వీరరసములు సూచనామాత్రములు.

4. ప్రహసనమున నితివృత్త ముత్పాద్యము. నాయకులు పాషండాదులు. హాస్యరసము ప్రధానమై యుండును.

5. డిమము దితివృత్తము ప్రఖ్యాతము. నాయకులు దేవ, గంధర్వపిశాచాదులలో పదునారుగురు ధీరోద్ధత నాయకులు. రౌద్రరస ప్రధానము. శృంగార, వీరరసములు సూచనామాత్రములై యుండును.

6. వ్యాయోగమున నితివృత్తము ప్రఖ్యాతము. ధీరోద్ధతుఁడు నాయకుఁడు. వీరరసము ప్రధానముగ నుండును.

7. సమవాకారమున నితివృత్తము ప్రఖ్యాతము గాని కల్పితము గాని యుండవలెను. నాయకులు దేవాసురాది ద్వాదశ నాయకులు వీరరసప్రధానము.

8. వీథియందలి యితివృత్తము కల్పితము. నాయకుఁడు ధీరోద్ధతుఁడు. శృంగారరసము సూచనామాత్రముగ నుండును.

9. అంకమునఁ బ్రఖ్యాత మితివృత్తము. ప్రాకృతజనుఁడు నాయకుఁడు, కరుణారసప్రధానము.

10. ఈహామృగమున మిశ్ర మితివృత్తము. నాయకుఁడు ధీరోద్ధతుఁడు. శృంగారరసాభాసము.

(సశేషము)

పుత్రప్రేమ

[కానూరి వేంకటసుబ్బారావుగారు]

(సారస్వతసమాజము)

గీతమాలిక

అది మధ్యాహ్నసమయమైన వేళ
ఎండ యెట్లు సహియించెదోయి నీవు
నీకు నీవయె సముఁడవు నీక్రమముగను
దేవ నీమహిమంబులం దెలియఁ దరమె.
కడుపు మాడుచునుంట నాకసమునందు
నందు నింగునఁ దిరుగాడు చాత్మకేమి
తొలుతను గన నేరమిం జెందుచెంతొ నంత
గ్రద్ద యొక్కటి, తూర్వాధఁ గానరేవయి?
జీవములు పోవునో యని చింతనొందు
గ్రొద్దు పరుగిడునని యెంతో పొక్కుచుండు
రెండు కనులనుదృష్టి సారించిచూచి
యేమి గాంచకఁ గన్నీరు నించుచుండు.
అటుల బెంబేలు దాని కత్యంతముదము
గలుగఁ గన్పట్టె నొకచోట నలఘు తరప్ర
మోదమునఁ దల్లిపిడి దవ్వులను నప్పుడు
కోడిపిల్లలు గుమిగూడి యాడుకొనుచు.
గాంచుతోడనె మిగుల వేగంబుతోడ
వానిపై కేకుమంద నద్దానిఁ గాంచి
భయము మనమునఁ బెనఁగొనఁ బరుఁగులిడుచు
కుక్కుటార్భక తతి ధైర్యగుణము వీడె.
అట్టితఱి నెటనుండిరో యచటి కధిక
వేగమున వచ్చెఁ దన్మాతవిస్మయముగ
గ్రద్ద నంతలో రెక్కలను విప్పి
కప్పె వానిపై నంతనఁ గదిసి దేవ!
అహాహా! సంతతిపై ప్రేమ యట్టిదిగద!
నరులకిట్టి బుద్ధి బోధింపనట్లు చేసె
నో యనఁగఁ దోచె నా కిలనుండి చూడ
దేవ మహిమ లెవ్వారికి దెలియ తరము.
దీన మనుజుల పాలిటి దేవుఁ డందు
రెల్ల బుధవాక్యములు కల్ల లల్పనమను
కాని సజ్జను లందరు కరముప్రీతి
నొందుచుందురు దీనిఁగని విని యొప్పుతోడ.

సూర్యుడు—లింగం—చంద్రుడు

స్వస్తిశ్రీ శుభశకవరుషంబులు ౧౧౫౨అగు నేటి తారణసంవత్సర వైశాఖశు ౧ గురువారం కురుమూరి శ్రీస్వయంభుదేవరకు చాగి పోతరాజులు పెట్టిన వ్రిత్తి ప్రాంతచెర్వువెనక అడ్డ అవనిరు నెలలకడమరు తురు నడిపి కొల్వ......వికాలవను దుబ్బపడికాను నాగినపదేవడు........ను మునుకుమానము పేర నవిటికుంట పడమట తోలచెర్వుల పొలం పడమట ఖ౧ కేతిసరము చెరువుకొంమ్నన మ ౧౪౨ కొల్లి కూళ్ల చెరువు పడమట ఖ౧గుడిమెట్ల చెరువున పడమర పాటికడవ ౧౮ బొల్లోజా కుంటలోవ ౧౬ పేర సానికుంట తూర్పున వ ౧౫ నందిగామ చెరువు యిరువొత్తను వ౧౭౪ రామిరెడ్డి కుమ్మంగూరి మూరి పెద్ద వ్రిత్తి విలిచిపెట్టినది వ ౧౫ తూర్పు చెరువున తోలచరల చెరువు తూర్పున వ ౧౦ గొలకుంట వాగున వ౫ తోటమూలను వ౧౬ పూరె బోదిరెడ్డి జయింతి ఆపె వ్రిత్తి విలిచిపెట్టినది ననగపాటి చెరువు పడమటి కొమ్మ్న వ ౧౦ వీరెలబోతు కొమ్మన పెద్దిచాత విలిచిపెట్టినది పెనుంగంచి పోలుచెరువున వ౧౦ బత్తిరెడ్డి మాతాండ మంచి వ్రిత్తి నందిగామచెరువున విలిచిపెట్టింది వ౩౪౦ వీరల బాన్నల పరాయు ఖాత విలిచిపెట్టింది వ౧౪౦ విర్లపాటి కల బ్రహ్మన వ్రిత్తి విలిచిపెట్టింది వ౩ వీర రావుల చెరువు తూర్పున వ౮౪౦ పూరె చాగిరెడ్డి పోరంకి బిట్టాజు పెరుమాండి పెద్ది వ్రిత్తి, కొరటి కగవ౩ పూరె వారు అఖండదీపము పెట్టింది పంద్రెండు తూములు మార్లవారు అఖండ దీపానకు పెట్టిన పెండవులు ౩౦ ఈ మొదవల కమునాడు మద్దిన బోయుండును కొడుకు కొమ్మనను నిత్య మూపెండు నెయ్యి వడుపువారు. నకల...........వ౫రాత్రులు తెర్వ్వవమూనావజేకుఅదొమ్మనబోయిండుఅఖండదీపానకువ౫ క్రొత్తచెరువుకొమ్మన వ౧౦గొపలిరెరారునకు మాస్వాతికను చేముగువది నివేదనలు తూము నిత్యము బియ్యము యేనుమానికెలపడి నడుపువారు శ్రీరంగ పెద్ది వ్రిత్తి విడిచిపెట్టినది వ౫ దీపానకు॥

స్వదత్తం పరదత్తం వా
యోహరేత వసుంధరా
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శ 1152

చాగి పోతిరాజు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకాలో చేరిన మ॥ నవాబుపేట గ్రామానకు వాయువ్యమూలను వుంచేసియున్న కురుమూరి శ్రీ సోమనాథస్వామివారి ఆలయములో వున్న శాసనము-

ఆలయముకు దక్షిణభాగమందు పడివున్న నిలువు స్తంభం నెత్తిన నంది వున్నది.

తూర్పువలక

స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౧౫౨ అగునేటి తారణసంవత్సర వైశాఖశు ౧ గురువారం కురుమూరి శ్రీస్వయంభునాథ మహాదేవిని అంగరంగవైభోగాలకు చాగి పోతరాజులు పెట్టిన నిరునెల వ్రిత్తి క్రొత్త చెరువు వెనక ద్రుబ్బను మ౧ మొగవాళను తి। తాటి తోట పడమటను ౧। దుబ్బలి కడమ దేవుని చాక క్రయము గొన్నది మ। అప్పరాజుచేత మంపడి క్రయము గొని పెట్టినది మం।౭ ప్రాంతచెరువువెనకను। కామరాజువారి చాత క్రయముగొన్నది మ। తోట చెరువుల పొలముసందున సాగి గణపయ పెట్టినది చవుటకుంట కొమ్మన మ౹౹ ఆ వుత్తరానయిట కారము చేసిపొలుమ మ౹౹ ఆ తూర్పున పొలాన ఖర సంవత్సర పుష్య బ ౧౮ గురువారము నాడు సోమయ సహాణింగారి ఆవతిని లింగమంగారు యిరుగారు పొరగొన విపోగి కేపకు యిచ్చినది మ౧౦ తి.........
.........లము కొలికొన్న చెరువు పడమట ఖ౧ ౫

తూర్పున సత్రాలశేరము లింగం థరిని న౧౦......... నకల రావి దక్షిణాన న౫ కొలాయపు తూర్పున ౯౧ న౧౦ పొటుమూదను న౧౨ ఆ వృత్తరాన అప్పారాసె న౩ చెర్వుకొమ్ముననే న౫ నందిగామచెరువుదక్షిణాన న౧౩ ఆ వుత్తరాన న౫ ఆ పడమటను అప్పరాజు చాళ్లనక యరమారెడ్డి క్రయము గొనిపెట్టినది న౨ను లాసి తూర్పున మతాలండ మంచిచేత చింతరెడ్డి క్రయము గొనిపెట్టినది నర రెండుతెములు నమమాని నాగిరెడ్డి నూకన పెద్దిచేత క్రయముగొని పెట్టినది నర౪౦ కొ౧డాలు వెనక న౩ అపరామటను న౩—

శ 1216

లింగమగారు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా లో చేరిన మం॥ నవాబుపేట గ్రామానకు వాయువ్య మూలను వేంచేసియున్న కురుకూరి శ్రీసోమనాథ స్వామివారి దేవాలయంలో వున్న శాసనము—

దక్షిణపుపలక

శకవర్షంబులు ౧౨౧౬అగు నేటి జయసం వత్సర ఆషాఢశు ౧సోమవారం స్వయంభు శ్రీమహా దేవునికి లింగముంగారు యిమగాయి చెలాగ్మ కాలవ అరుతుంబటి అట్టిశేను శీనువములుం గాంపులు భట్టుం గోపకు చాల క్రయముగొని వడిమి కాలవ దిగువ పెట్టిన ప్రత్తి అవశి అర అరయం గాపరివారి చాతను క్రయముగొని పెట్టిన్న ప్రత్తి ప్రత్తివింతనున్నల కద న౧౨ కేనా సోమయ.................... కడ తమ ప్రత్తి దివానకు బవపిన న౧౦ చెన్నదే విసెడు కొండకంచి పొలము సందున గుంపు భూరాజు గారి చాత క్రయముగొని పెట్టినది న౧౧ ను రామ అకు లింగమంగారు యేలారుకపేను న౧౦—

జమ్మి తూర్పున పొలం న౫ తోటమూ అమ కొమ్మనపెద్ది వృత్తి త్రాత ఖాదిరెడ్డి క్రయము గొని పెట్టి చేసిన ౧౦ వూర నెర్వు పడమటకో మ్మన జయంతి అక్కప్రత్తి విరభాదిరెడ్డి క్రయము గొని పెట్టినది దనికర రామరెడ్డికోట మల్లయ్యచాత క్రయముగొని రెండు చెరువుల నడుమ పెట్టి చేసు న౨౪—

స్వదత్తాం పరదత్తాం వా
యో హరేతి వసుంధరా
షష్టిర్వర్ష సహస్రాణి
విష్ఠాయాం జాయతే క్రిమి॥

శక ౧—లేదు

చాగిరెడ్డి

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా లో చేరిన మం॥ నవాబుపేటకు వాయువ్యభాగమున వేంచేసియున్న కురుకూరి శ్రీ సోమనాథస్వామివారి దేవాలయం—

ఉత్తరపుపలక

పయ్ని కొంత వ్రాత పోయినది

కన్న రామిరెడ్డి వాగున న౫ రాళ్ళ చెర్వుల తిప్పన న౧౦ ఆ పడమట శంకరయ్య ప్రత్తి నల్ల మలశేరము గుట్ట కసమ న౧౦ మర్రేటి తూర్పున న౩ అదవుణం కుంటన న౧౦ బంపిప్రోలు రెడ్డి మర కను దోపు కూచనచాత పెద్దిరెడ్డి క్రయము గొని పెట్టి నది న౬ పెంచేల పొలమీదను న౩ కొండ కంచి తెరువు వుత్తరాన కుమ్మంగూరివారిచాతచాగిరెడ్డి క్ర యము గొని పెట్టినది న౩ యమ్మ్ణవారి కుంట తూ ర్పున తోపు కూచన చాత మందం బోచిరెడ్డి క్ర యము గొని పెట్టినది న౬ నక్కలరాయి తూర్పున న౨ అప్పారెడ్డి న౩ కొలనూరి కాడను న౩ వంగవారి చేత మంచిచాతను నూరపురెడ్డి.............శ్రీరంగ మంచి పెద్ది చాత క్రయము గొని పెట్టినది న౫ పర స్థానముల ప్రత్తి పెనుగంచి ప్రోల్ని చాగి గణపతి దేవరు పెట్టిన ప్రత్తి తూర్పు ౯౧ న౫ తోటచెను

వుల పొలము సందున పూర్తి ముప్పైయారు కుంటలు నకెఅహ్లోని పొలిపాలం నకె....................

శా 1639

వాసిరెడ్డి నరసన్నగారు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకాలో చేరిన నవాబుపేటలో రాజా వాసిరెడ్డి నరసన్నా వారు ముదిగొండ యెల్లన్నారాధ్య అయ్యవారలంగారికి మాన్యముగాను వ్రాయించి యిచ్చిన దానశాసనం॥

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు ౧౬౩౯ అగునేటి వ్యవహారిక చాంద్రమాన హేవిళంబినామసంవత్సర కార్తీక శు ౧౫ సోమవారం సోమోపరాగ పుణ్యకాలమందు భారద్వాజసగోత్రోద్భవ మును సప్తారాధ్యపౌత్రు వీరంన్నారాధ్యపుత్రులైన ముదిగొండ యెల్లన్నారాధ్య అయ్యవారలంగారికి వల్లుబ్లిగోత్రోద్భవులయిన వీరపనేడిగారి పౌత్రులయిన రామన్నగారి పుత్రులయిన వాసిరెడ్డి నరసన్నా దేశముఖు శ్నేవరు సర్కారు ముత్తుజాన్నగరు నకయిరాగారు వ్రాయించి యిచ్చిన ధర్మశాసనపత్రిక. నవాబుపేట దరయూరి పొలంలోను క్షైరముత్తుం జొన్న విత్తులపాటి శివాక్షేత్రంగా యిస్తిమి గనుక మీపుత్ర పౌత్ర పారంపర్యం అనుభవిస్తూ వుండేది.

స్వదత్తా ద్విగుణం పుణ్యం
పరదత్తానుపాలనం
పరదత్తాపహారేణ
స్వదత్తం నిష్ఫలం భవేత్॥

యిందుకు సాక్షులు—కూచిపూడి రావుల పాటిదారి। దరుశానవు మామిళ్లపల్లివారి మాన్యం। నడమిటికి పశుపుడొంక వుత్తరానవు మీపూర్వపు మాన్యం

నరసన్న వ్రాలు

శా 1733

కల్వకొలను వెంకటనృసింహరాయ

బందరుజిల్లాయిలాకా నందిగామ తాలూకా పా॥ వం॥ జగ్గయ్యపేటలో గ్రామానకు వుత్తరంగా వున్న విజయగిరి అనే పేరుగల కొండకింద వేంచేసియున్న శ్రీలక్ష్మీనృసింహస్వామివారి ముఖమంటపానకు తూర్పుభాగాన నాటివున్న నాగ్ధ్వజ కద్దైన రాతి స్తంభం మీది శాసనం॥

శ్రీలక్ష్మీనృసింహ॥ స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకాబ్దాః ౧౭౩౩ అగు నేటివరకు ప్రజోత్పత్తినామసంవత్సర ఫాల్గుణ బ ౧౦ శుక్రవారమందు శ్రీవిజయగిరి అనేటి నాళ్ల స్వయంభు కాశీ దివ్యక్షేత్రాన స్వయంభులయిన శ్రీలక్ష్మీనృసింహస్వామివారికి జా కుమారానకు ప్రేరణల్ల స్వర్ణగిరి గోత్రులున్నా [illegible] పౌత్రులున్నా [illegible] రాయ [illegible] పుత్రులున్నా లక్ష్మీకళత్రులున్నా శ్రీవిజయ దివ్యాది పంచ సీమాఖండమిభూమండలాధీశ్వరులున్నా అయిన్న రాజా కల్వకొలను వెంకటనృసింహరాయ పద్మనాయకమణి ఆచంద్రార్క స్థాయిగా ఎలువదికుల తిరుమలస్థలముల యందు దివ్యకోవెల మంటప ప్రాకార గోపుర నిర్మాణంబుగావించి శ్రీస్వామికి। నిత్యోత్సవ। పక్షోత్సవ। మాసోత్సవ। బ్రహ్మోత్సవ। కళ్యాణోత్సవాది కైంకర్యములు జరిగేటందుకు విజయగిరి సీమ గ్రామాదులలో పండిన సమస్త ధాన్యాదులన్నా [illegible] నిర్ణయించినాడు.

శా 1638

మేదుకొండవారు [illegible]

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా పా॥ వం॥ జగ్గయ్యపేటలో గ్రామానకు వుత్తరముగా వున్న విజయగిరి అనే పేరుగల కొండకు పడమర వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారి యెదుటవున్న రాతిధ్వజస్తంభంమీది శాసనం॥

స్వస్తిశ్రీ శాలివాహనశకవర్షంబులు ౧౭౭౮ అగు నేటి దుర్ముఖినామసంవత్సర మాఘశుద్ధ ౧౫ సోమవారం మేడుకొండూరు రామరాజు కొమ్మనయపాలెం హనుమంతుడి సన్నిధిని నిల్పెను.

శకం — లేదు

బలిశెట్టి మల్లయ్య కుమారుడు చన్నయ్య

బందరుజిల్లా యిలాకా నందిగామ తాలూకా వా॥ మం॥ జుజ్జూరులో గ్రామానకు వుత్తరంగా వున్న విజయగిరి అనే పేరుగల కొండకు పడమరగా వెంచేశియున్న శ్రీఆంజనేయస్వామివారి గుడికి దక్షిణంగా పడివున్న నల్లరాతిమీది శాసనం

పార్థివనామసంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమి గురువారాన బలిశెట్టి మల్లయ్య కుమారుడు చన్నయ్య జుజ్జూరను భైరుతిమూలను కూపప్రతిష్ట చేసెను.

శ్రీరంగనాథుని సేవ

శ 1744

బయ్యావరపు రెడ్డి

బందరుజిల్లా యిలాకా నందిగామ తాలూకా లోచేరిన జుజ్జూరుపరగణాలోచేరిన మం॥ తిమ్మాపురం భైరవుని పాటిమీద యీశ్వరుని గుడిముందర వున్న ఆంజనేయస్వామివారి దగ్గిరపాతివున్న నల్లరాతి మీది శాసనం.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౭౪౪ అగు నేటి చిత్రభానునామ సంవత్సర అధికఆశ్వీజ బ౧ శ్రీవారంన్న ౧౨౩౨ ఫసలీ మం॥ భైరవునిపాడు బూపతిఘనుడిపేట కు మధ్యజరిగిన పొలిమేరవ్యాజ్యానకు చన్నపట్నం సదరు అదాలుత్కోర్టువారు తీర్చిన తీర్పుచొప్పున మచిలీపట్నంజిల్లా కోర్టువారి ఆజ్ఞప్రకారం బయ్యావరపు రెడ్డిగారు యిరా ఓక్లబంట్రోతును పంపి భైరవుని పాలెం మల్లిఖార్జునస్వామివారికి వాయువ్య భాగాన వున్ని శాసనస్తంభం మొట్టునుంచి తూర్పు భైరవునిపాడుశివారు నాగాంబుడు పాటికి వుత్తరం ఆలాంతుఘానుడిపేట శివారు అక్కులపాటికి దక్షిణం ... వరకు పొలిమేరచాలు తుంమల కుంట గొంతుకు మట్టుకు వేయించిన శిలాశాసన ము జరయినది.

శకం — లేదు

బొమ్మనాయునింగారు

బందరుజిల్లా యిలాకా నందిగామ తాలూకా లో చేరిన జుజ్జూరు పరగణా యిలాకా భైరవుని పాడుశివారు తిమ్మాపురముకు తూర్పుగా లాయపాలం పాయకారీలు దున్నిన ఆముదపు చేలో వున్న నల్లరాతిమీది శాసనము.

పయిభాగముకొంత విరిగిపోయినది

మూలస్థానం మల్లిఖార్జునదేవరకు చెల్లి భైరవుని పాలంను గండరగండ రాజాధిరాయ రామ సహాయ శ్రీకమలబాలబొమ్మ నాయకుని కొమారుడు బొమ్మనాయనింగారు తాటితోట పెట్టింది మూల స్థానం మల్లిఖార్జున దేవరకు సమర్పించెను.

శకం — లేదు

రావుఖరసుభేది

బందరుజిల్లాయిలాకా నందిగామ తాలూకా కొండపల్లిపరగణాలో చేరిన మ॥ అనుమంచిలో గ్రామానకు తూర్పుగా వేంచేశియున్న శ్రీరామలింగస్వామివారి ఆలయంలో ద్వారబంధంక్రింద దక్షిణభాగమందు వేశియున్న నల్లరాతిమీదిశాసనము

ప్రభావతీప్రద్యుమ్నము—భావవర్ణనములు.

[చాగంటి విశ్వపతిశాస్త్రిగారు]

(సారస్వతసమాజము)

భావములు హృదయజన్యములు. వానిని వ్యక్తీకరించుట కష్టము. వ్యక్తీకరించి చదువరులను మెప్పించుట అంతకంటె కష్టము. నూతన కావ్యప్రబంధమున మనోగతభావము లెంత మనోహరముగా వ్రాసి స్తుతిపాత్రుఁడైనాడో యీ వివరము చూతము! అట్టి హృదయరంజకములైన వర్ణనముల నీక్రిందివి ముఖ్యమని చెప్పవచ్చును. ఇంద్రుదీనావస్థ వజ్రనాభుఁదుర్న్యాయము వల్ల హంసలకు కలిగిన దురవస్థ; ప్రద్యుమ్నుడు చెక్కిలిపై చేయిఁ జేర్చి చేసిన తలపోతలు; ప్రభావతి విరహావృద్ధిక్రమము.

ఇంద్రుని దైన్యము

దేవలోకమున వజ్రనాభుని వలన తనకు కలిగిన కష్టము లింద్రుఁడు ద్వారకకు వచ్చి కృష్ణునితో చెప్పి విచారించును. అతని దీనదశ విన్న వారికి మనస్సు నీరు కాకమానదు. ఇంద్రుఁడొక యమాయకపు జంతువని తోచును. గంగిగోవుకంటె మెత్తది. వజ్రనాభుఁడన్ననో మదముచే చెలరేగిన అడవియేనుగువంటివాడు. తపమున బ్రహ్మను మెప్పించినాడు. ఈప్సితవరములు వడసినాడు. మాయతో తపముల కైనను చొరరానిదగు వజ్రపుర మతని పట్టణము. వానిని జంపుటకు దేవతలకైనను శక్యము కాదు. ఇంకాతఁడు కన్నుగానక సంచరించుట వింతయా? కాదు. పరువంబు, కలిమి, దొరతనము, అరయమి ఈనాల్గు యాతని యందు మూర్తీభవించినవి. ఇక మదమెక్కుట కెంతసేపు. మొత్తనివాని మొత్తబుద్ధి అతనికింద్రుడే లోకువ. కల్పవృక్షములు, చింతామణి కామధేనువు, అమృతము, దేవవేశ్యలు కలిగి సుఖముగా కాలక్షేపము జేయుచున్న యింద్రునిపై వజ్రనాభుఁడు తన మదోద్రేకము గనపర్చెను. అధికారాంధుడైన రాక్షసప్రభువులు స్వర్గముపై దాడివెడలుట యన్న వ్రేలెత్తుపై బడిబోవుట వంటిది గదా!

కనుక వజ్రనాభుఁడు నాకముపై దండెత్తెను. అతని సేనలు నందనవనములో విడిసెను. కల్పవృక్షాదులపవిత్రత చెడెను. ధ్వంసమయ్యెను. దీనికి ప్రతీకారము చేయుట కింద్రుఁడు చాలఁడు. స్వశక్తి పరిమితి తెలిసియుండెను. బృహస్పతితో మంతనమాడి యింద్రుడు వజ్రనాభుని తన పురమునకు రప్పించి మర్యాదచేసెను. విడుదులు పాలుపెట్టించెను. మర్యాదకు మారు నారాతివంటి మనస్సు? వజ్రనాభుఁడు దేవలోక భోగము లన్నియు కావలె నన్నాడు. తనకు తన వారికి అమృతము పోయవలె నన్నాడు. రంభను తన విడిదికి పంపవలెనన్నాడు. ఇఁకను నింద్రు ననేకములగు పాట్లుపెట్టినాడు. వజ్రనాభునికి జేసిన మర్యాద 'గాడిదపిల్లకోమలమైనది' ఇంద్రునికి కౌఁగిలితో తలఁగోసుకొన్నట్లైనది. వజ్రనాభుఁడు పెట్టిన కష్టములన్నియు ననుభవించినాడు. ఎంతపాపముఁ జేసిన జంతువో కదా యింద్రుడగునని యాత్మ నెంచుకొనెను.

వజ్రనాభుని చర్యలు మేరమీరినవి. సైన్యములతో నారాక్షసుఁడు దేవసభలోనికి "మాటలాడ పనివచ్చె" నని ప్రవేశించెను. సత్కరించుటకు లేచి వచ్చిన దేవేంద్రుని సింహాసనముపై తటాలున పోయి కూర్చుండెను. వజ్రనాభుని సేవకులును తమ యజమాను ననుసరించిరి. ఋషిపుంగవులను కొట్టికొట్టి వారాతల పాఱవైచి, ఆయాసనముల నధిష్టించిరి. దీని నంతయు నింద్ర బృహస్పతులు చూచుచునే యుండిరి. ఏమియు ననలేకపోయిరి. కాని యింద్రుఁడు మాత్రము మేకపోతుగాంభీర్యము జూపినాడు. వజ్రనాభుని చర్య లవమానము దెచ్చెనని దిగులెంతమాత్రము పడలేదు. ముప్పు వచ్చునని యెఱుంగును. పైగా వజ్రనాభుని బహూకరింప ప్రయత్నించెను. కాని మర్యాదలు రాక్షసునికి మొగము మొత్తినవి.

"క. నీమంచితనపు పటిమల
నేమెుగవోడుచు తెలియంగ కల్గించితిగా
నేమిటికి నాకు నీదు ప్ర
భామాధురి యొందు వినుము నగవర్తివైనన్

మత్తకోకిల. ఎంతకాలము నీవు నాకము నేలి
తిప్పటి నడి నా
కంతకాలము నేలఁ బాసి ఓడొం
కశ్యపమౌనిరా
ట్స్వాతంత్ర్యము మీకు దానవజాతికి
న్నిగాదు నీ
వింతయుంగని గాజ్యపీఠి నేను మె
ట్టితి తేనియున్

ఆ. ఇట్లు నేయు నేని యింద్రమీరల్ల నా
చేతిలోనివార చెప్ప నేల
యిప్పుడపట్టి నిగ్రహించెద"

అని వజ్రనాభుండు పల్కెను. ఇంద్రుండా మాటలు విని తన ప్రేలుతోడనే తన కన్నుపొడిచి నాదనుకొని మఱియొక యుపాయము పన్నెను. "తియ్యనినోట చేసు మేయుట తగవు కాద"ని చెప్పుచు తను జగడము పరిష్కారము చేసికొనుట కింద్రుండు వజ్రనాభుని కశ్యపుని కడకు తోడ్కొని పోయెను. కశ్యపుండు దాతగవు తన యజ్ఞానంతరము తీర్చెద నని చెప్పి యొవరిపట్టణములకు వారిని బొమ్మనెను. ఈనిష్పక్షపాతమైన తీర్పు దేవేశ్వరునకే మేలైనది. దానవునికి పులినోర కండ విడిపడ్డట్లైనది.

కాని రాక్షసుండెప్పుడు మదమెక్కి మీద బడునో యని భీమరథరవకు కడుపులో బెదురుగానే యున్నది. శ్రీకృష్ణునొద్దకు వెంటనే బోయి యీదీనావస్థ చెప్పుకొనెను.

ఈ వర్ణనమునకు గల ప్రాముఖ్యత

ఈవర్ణనము కరుణారస ప్రధానము. కథ ముమ్మరించు పెలుగుట కుపపత్తి యొసగినది. వజ్రనాభ పాత్రప్రవేశమువల్ల కథ యాతని సంబంధమైనదని యీవర్ణనము చెప్పకమానదు. చదువరుల మనస్సున నింద్రునియెడల కరుణయు వజ్రనాభునియెడల క్రోధము దలకొల్పఁ జేసి యొకరిప మింకొక దానికి దోహదమగునట్లు చక్కగా వర్ణించిన కవి యెంతమెప్పదగినవాడో. కాని యింద్రుని పాత్రయొక్క గౌరవమునగ్గకుండ కవి తగినట్లు వర్ణించినాడా యను శంక కొలదిగా నైనను పుట్టకమానదు. పునర్జన్మము గణింపకపోయిన యెడల యిదియే కథను ప్రథమమై వన్నెతెచ్చినదని చెప్పవచ్చును. దీనిని కవి మనోహరముగా వికసించుటచే చదువరులకు ముందు కథ పై యాభిలాష మెండుగ పుట్టించును. ఈవర్ణనము లోని "ఎంతపాపము జేసిన జంతువో కో యింద్రుండగును," "కట్టుబట్ట యొకటైనది" "గ్రక్కుమిక్కు మనకుంటి," "పంకజనాభయేఁ బడ్డపాటు రయు" "ఎవ్వడేమనుకొంచి మైబడునో" "నీవను గటుపెట్టిగా వెతకును" "మనువిప్పరఁ బట్టిన నేమిదిక్కు" అనుమాట లింద్రుని దైన్యమెంతటిదో పెళ దపరచుటయే గాక చదువరులకు సహృదయపు బ్టింపక తప్పదు. అందుచే హాస్యరసము కూడ కొలదిగ ఈ వర్ణనమున నిమిడియున్నది. "అపోతని మేము చెప్ప నమబూరికే నైకొనక" "మాపలుకు నీవు నీపలుకు మేము చేసి బ్రతుకట" "మీరెల్ల నా చేతిలోనివార చెప్ప నేల" "పోనాడు కోదదవా" "తియ్యని నోర చేసు మేయుట" "తలనిండగ నగ్నము పోసితేని" "ఓదల బంద్లుపచ్చ బుల్లోడలవచ్చి" మొదలగు ప్రయోగములుగల యీవర్ణనము కవియొక్క సంభాషణా రచనా సామర్థ్యము జాతీయప్రయోగ సామర్థ్యము వెల్లడించును.

హంసలకు గల్గిన తిండిలేమియను దురవస్థ

శుచిముఖి దేవేశ్వరునితో మనవి చేసుకొన్న తన జాతిహంసలకు గల్గిన దీనావస్థ ఈ ప్రబంధమున చాలతక్కువగా వర్ణింపబడినప్పటికిని మిక్కిలి రసోదంచితము. ఈవర్ణనము కరుణా రసప్రధానము. ఇంద్రుండు మాయతాలపములకైనను జొరరాని వజ్రపురికి హంసలచే నేను నడపనెంచినాడు.

అప్పరసలవలన తిరుగు హంసల రావించినాడు. అమ్మాయి తత్త్వార్థము స్వర్గమునందే తెలిసినది. కి[illegible]ప్రాంతముల తిరిగెడు వార లాప్తులు కారని యిం ద్రునికి తోచునను భయము శుచిముఖికి గలదు. కను క తమయెడల అపనమ్మకము పోగొట్టుకొనవలెను. పోగొట్టుకొనుటయే గాక నమ్మకము గూడ పుట్టించు కొనవలెను. నిజమైన కారణములు చెప్పినగాని యే ర్పడిన నమ్మకము పుట్టదు. అందుచే శుచిముఖి దేవేంద్రుని యెదుట అంతరార్థము గలదని చెప్పుకొని తామా వజ్రనాభుని పురికి పోవుట ముఖ్యముగా కదుపురకు [illegible] తెలిపెను. అచ్చటికైనను తామేల వజ్రపురికి పోవుచుంటిమో దానికిని కారణములు చెప్పెను.

చ. "తడవులు స్త్రీయోము [illegible]
తంబును బోదుము వానివీటికిన్
గడుమహి నాలుమింగదుపు
[illegible] స్వర్లోక వాఘ మా
రెమొగల [illegible] తప్పివిస
[illegible]ము పసలమాట నొక్క [illegible]
బడినిచి [illegible]గాక [illegible]
ప్రాంతముఁ జేరెడివార లాప్తులే!

వ. ఏముం బోక మానెడు వని తలంచుమేని

సీ. గగనసవంతిలో [illegible] సువర్ణాబ్జము
లందుమే లేప్పితా నపహరించి
మానసంబు శిలాత్మ మానసంబును బోలె
నిస్సారసత్త్వంబు సెరయజేసి
[illegible]సరంబులోఁ గుందనంబునమ్మి
[illegible] కిల్మించి
సౌగంధికాల్యకాసారములు [illegible] మాత్ర
శేషమై దీనతఁ జెందఁజేసి

తే.గీ. మతిచలింగల దివ్యాంగనలు [illegible]
తనమకేళివీర్ఘికలఁగు [illegible]
జాతులెల్ల నాటించి నా [illegible] నాకేంద్ర
యెటుల [illegible] హంసములను"

అని శుచిముఖి యింద్రునితో మనవి చేసు కొనెను.

[illegible]వర్ణనములు [illegible] ప్రాముఖ్యత

వజ్రనాభుని దుష్టచేష్టలు [illegible] జీవజంతువులను గూడ [illegible] వర్ణనమువలన [illegible] వజ్రనాభుని [illegible] [illegible] సర్వనాటను ప్రా ణము [illegible] హంసలు [illegible] టయే నిర్ణయము. [illegible] ప్రధానమైన శుచి ముఖి ప్రవేశము [illegible] వజ్ర నాభ రాక్షసుని [illegible] సంబంధమైన వని, వజ్రపురిలోని [illegible] [illegible] ప్రవేశముల్ల చే సూచితము

[illegible]

[illegible] దేకాంతమ [illegible] విన్యాసగంధస్థలంబ [illegible] చేసిన తలపోతల వర్ణన ము [illegible] మనోగతభావములను [illegible] ముగా వర్ణించుట [illegible] చెప్పవచ్చును. ఈ వర్ణనములోని కొన్ని తలపోతలు సామాన్యములే. [illegible]గా వర్ణింపఁబడినవే, కాని సౌందర్యరాశి యగు ప్రభావతిని గూర్చినవిమక [illegible] కుమారు నకు పుట్టినకొన్ని యవ్యక్తభావములును, మనస్సున బుట్టిన [illegible] వర్ణించుట కలవిగాని దైనను [illegible]గా వర్ణించుటవలన నాతని కసాధ్యమైన దేదియును లేదని స్పష్టము. [illegible] హంస పల్లి ప్రభావతీసౌందర్యమును వినియున్నాడు. విను నంతసేపు మాటలుమాట గాని [illegible] గాని లేదు. శుచిముఖి ప్రభావతిని గూర్చియు చిత్రఫల కము గూర్చియు తెలిపినపిమ్మట ప్రద్యుమ్నుని [illegible] వాక్కు నిమేషమైనను నిలువలేదు. [illegible] రాజ కార్యమునకు భంగకర మని యెంచితే [illegible] కను కలిబలముకంటె [illegible] బలము [illegible] ప్రభా

పతియొక్క సౌందర్యమును గూర్చి విన్నదాది హరి కుమారుని కామెపై మనస్సు లగ్నమై విరహమునకు మేరలేదు.

ఉ. "ఉద్య దపేక్ష పక్షిచవి
 తోక్తు వి[illegible] జనాంగీక చం
 ద్రాద్యుపమాన శోభన స
 హస్రగుణంబుగ పెంపుచేయ
 త్రాద్యఖిలాంగ లక్ష్మి [illegible]
 కిందన అంతి గుణుల్ వయించి, యా
 హృద్యశరాంగిమూర్తి సొబ
 గెల్ల నొకింతగ జూడు నాత్మలో.

చ. మదినావినంత మేరయును
 మావ కతం దుపమానకోటి యీ
 ప్పిద మఖిలంబు నిల్లు గదుఁ
 బెరుక్కుమదుంగులుగా దలంచి, త
 త్తదవయవత్వ సుస్థితికి
 దార్పగ నస్మది రాత్మరూప, మె
 య్యది యదియే కనంబడియె......"

అమ్మద్దియం గనుంగొను భాగ్య మెప్పుడో యబ్బదో, తత్సంగము చేర వీలు కలుగునో కలుగదో తన కామె లభించునో లభింపదో యాగిటఁజేర్పుట కనతలపోతలు సామాన్యములే! చిత్రఫలకమున తన రూపు గలదను నిదర్శనము వల్ల తాబాసపడుట యూ సామాన్యమే. దొరతనంపు నీటుచే వ న్నెర టాంగనకు సమాధానము చెప్పకపోతినిగదా! అందు వలన హంసికి యనాదరము తోచు నేమోయని ప్రద్యుమ్న దనుకొనుటయూ సహజమే. ఏలనన నీయూహల కన్నిటికి వెనుకజరిగిన కథయందు తగిన కారణము లున్నవి. కాని

ఉ. "ఏనొకయించుకంత మన
 సిచ్చినమాటలు పల్కుచుండగాఁ
 గాని మరాళి యద్దనుజ
 కన్యక నైనను వొత్తిదూచి యే
 మైన ననంగ బూనునని
 యూత్మకు దోచుచునున్న దిప్డు కా
 రేని ప్రసంగమున్ దిగిచి
 రోల నుతింపఁ దదీయ రూపమున్.

మ. అటుగా కద్భుత రామణీయక గుణా
 ఢ్యం బైన సద్వస్తువున్
 బటువాచా గవిపల్ ప్రసంగముననన్
 భాగంబు మట్టన్ రసో
 త్కటతం జెప్పక మానఁజాలరను ప
 క్షం బొందు భావించిననన్
 ఘటియిల్లు న్వారి తాంగ వర్ణనకు ని
 క్కం బన్యథా సిద్ధియున్"

అను భావములు నిరుపమానములు వాని యందలి రస మనిర్వచనీయము. నైభావములవల్ల హరికుమారుం డనుమానము మాని యెట్లు కృతనిశ్చయుండై నాడో గోచరించును. తన నిశ్చయమును బలపరచుటకు "హరి కుమారు వాసవపుండుఁ దము వంపిన కార్యము హంసితానమై ధరణికి డిగ్గి చెప్ప" "నాదురూపె యా కన్నియ చేతి చిత్రఫలకంబున నున్నది. యెవ్వ రట్టిదో యన్ను నెఱింగి వ్రాయునని నన్ శివ వ్రాయుట వింటి"

"సీ. శివసన్నె! వాసియిచ్చిన పత్రమునను లే
 ఖన నిమిత్తము వేఱ కలుగునొక్కొ
 కలుగ దంత ఃపురకన్య కిట్టిది థిర్ప
 పరిచ్ఛేదకొ ఘటిల్లు టనుగు గాన
 నదియున్నస్యైనను దగభీష్టయును వరి
 త్రామాత్రఫలకమై జాఱునొక్కొ
 జాఱ దీశ్వరి యిచ్చె సత్కృపవవిచాల
 వేడ్కఁ జామటఁ జెప్ప వింటేఁ గాన

తే. నిట్టిగతి జెల్వకున వెద్దుపెట్టునొక్కొ
 పెట్టి దనిదా సృజించిన బిడ్డగాన
 పొంకగుచునంతకిదియ శ్రీపురమునొక్కొ
 పడదజాఁడు చెప్పెనని వినఁబడియెగాన"

అను నీ యుదాహరణంబులు మదికి దెచ్చుకొని బలపరచుట యుక్కిలి సమంజసముగాను మనోహరము గానున్నదనుట నతిశయోక్తి యొంతమాత్రము గానేరదు. ఆ తదుపరి హరికుమారుని తలపోతలు

సామాన్యము కే, ఇంక విరహము చెందుటగూడ సహజము.

తలపోతల ప్రాముఖ్యత

ఈ తలపోతలవలన వారికుమారుని ప్రేమ స్థాయిని చెందినది. అటువిమ్మట ప్రభావతికి అస్వస్థతంగించుట కాదు యత్నము చేయుట సహజము. దీనికి నిదర్శన మతఁడు సుముఖికి లేఖ వ్రాయుటయే. కనుక ఈ వర్ణనము కథా విస్తీర్ణమునకు తోడ్పడినది. ప్రద్యుమ్న విరహమునకు తగిన యుపపత్తి నొసఁగి కారణభూతముగా తెలిపిన ఈ వారికుమారుని తలపోతల వర్ణనమే.

ప్రభావతీ విరహవృద్ధి

ప్రభావతికి ప్రద్యుమ్నునిపై ప్రేమకు స్వప్నము విత్తనము. కల నిజమనుటకు నిదర్శనము చిత్రఫలకము. పిదప రాగవల్లరితో నామెపలుసార్లు సంభాషించుట ప్రేమాంకురము మొలకెత్తెను. ఇక శుచిముఖి ప్రద్యుమ్నుని గూర్చి యూరించి తెలిపిన మాటలు ప్రభావతీ ప్రేమవృద్ధికి విరహవృద్ధికి దోహదభూతములైనవి. ప్రద్యుమ్నునిపైని కాంక్ష ప్రజ్వలింపఁ జేసినవి. హంసిమాటలలో ప్రద్యుమ్న రూపగుణగణాది వర్ణన మిమిడి యుండుటచే ప్రభావతీ విరహవృద్ధి క్రమము గమనించుటలో ప్రద్యుమ్న పాత్రాభివృద్ధియు గమనింపవలసి వచ్చును.

"ఉ. హిమగిరిరాజకన్యపరమేశ్వరి నాకలసు ప్రసన్నయై
విమలదరస్మితామృతము వెల్లువ చెక్కులపిక్కటిల్లఁగన్
మమతను జేరఁగాఁ బిలిచి మక్కువ చేసను నొక్కవేళ మే
నిమము మనీష నొక్కమగనిన్ సృజియించితినంచు మెచ్చుచున్

"సీ. సంకల్పమాత్ర శక్తిఁ జ సన్నిధాపితం
బగు చిత్రఫలకంబునందు నొక్క
పురుషు సత్యాశ్చర్య తేజో రూపలావణ్య
గాంభీర్య శౌర్యాది గుంభితాఖిల
గుణములఁ గొమరొందు కొమరుఁ బ్రాయపు వాని
వ్రాసి యిత్తంపనే వల్లభునిగ
ప్రద్యుమ్నుఁ దనరెడు ప్రభుకుమారుఁడు నీకు
నిద్ధ జిక్కుచు జనియించినట్టి
తే. భక్తిఁ డిప్పరి మేలనో పొందితివి మఁ
జెలిక"

ఈ వృత్తాంతము ప్రభావతికి ప్రద్యుమ్నునిపై ప్రేమ పుట్టుటకు కారణము. కాని నిజముగా చిత్ర ఫలకమునందలి పురుషుని వంటివా డుండునా యను సందేహ మామెకు దోచుట సహజము. ఇంకొకరితోఁ జెప్పిన సందియము బాయుట కనుగొనును. రహస్య భంగము చేయుటకంటె ప్రాణము విడ్చునంతటివారితో చెప్పవలెను. ఆమె కట్టిది రాగవల్లరియే. తదుపరి యామెతో నట్టి రహస్యమైన తాప వేదన నెఱిగించుకొన్నది ప్రభావతి. కనుక రాగవల్లరికి కలవృత్తాంతము తెల్పి చిత్రఫలకమునుఁ జూపినది. తానును జూచినది. తేటతెల్ల చాలసేపు మాటలేదు. కాని చూపక యుండలేదు.

" చ. కలకల నవ్వినట్లు, తెలి
కన్నుల నిక్కము చూచినట్లుతోఁ
బలుకఁ గడంగినట్లు కడు
భావగభీరత లజ్జినట్లు సెం
పొలయఁ దవర్చి జీవకళ
యుట్టిపడన్ శిల్ప్రాసినట్టి యా
చెలువుని కాభిముఖ్యము భ
జింపఁ దలంచెను దాను బోటియున్"

"ఉ. చిత్తరువన్న నిశ్చయము
చేసెదు గుండె మొగంబు మూద మో
మెత్తును సత్యపుం భ్రమ స
మృద్ధిని గ్రమ్మఁ దక్షణంబులో
నొత్తుమఁ దత్తరంబుఁ బ్రప
యుక్తి మనుడంగ నిరీక్ష. నొచ్చుచో
మొత్తును భర్తమాపు దను
మోచుట దోచిన నోసరిల్లుచున్" ..

వెంటనే ప్రపయు విఘ్నము చేయుచున్నను చిత్తరువన్న నిశ్చయము సాధ్వరించుటచే నామె ప్రియుని రూపము కనులార చూచి తనివి కొందెను. ఆమె మనస్సున ప్రేమ క్రమముగా వృద్ధి చెందుచున్నది. "ఈతని సృజించిరో జోడుగఁ గోరి సుమ్ము దాని సెంతయు వేర్పుమీఱ వజ్రశిల్పి సృజించె నిన్నుం బ్రభావతీ" యను రాగవల్లరి పలుకులు నిష్కపటములు మాటలుగా కన్పట్టినను ప్రభావతికి మనస్సులో నిష్టమైన మాటలే. కాని యామెకు నిజముగా నట్టి పురుషు డుండునా యను సందేహ మింతటికి పోలేదు.

"క. ఇటుగాక లోకముల నిం
 తటి చెలువుఁడు గలఁడె కలిగినను నెబ్బడి యిం
 తప్పటి వన్నెట గలఁడని యు
 క్కుటపడ వన్నెల్లచుటంబ కరగుఁ జెలంగెన్"

అనుమమునను పొంది దరిజేరి పటమునతొంగి చూచి "కడుఁ బడిలముగా కనరింప నతని రూపము చుట్టునా నది యుండు సందియము లేద"ని మఱియు ప్రభావతితో

"చ. అరయనింక లేపడిగ ద
  ల్లవె యాతఁడు శంబరుం ద్రిలో
 కానిని ద్రుంచునప్పటి ప్రహా
  రకిణంబు లురంబునందు నా
 హా! రతి కంకణాంకములు న
  ల్లవిగో మొదయందు వీర కృం
 గార కళాఢ్యు నిట్లుతని గ
  ట్టిగ చిత్రరేఖ లిఁగి వ్రాసిరో"

అని ప్రద్యుమ్నునిపై శృంగార కళాఢ్యత్వమే బాల్యాధి శౌర్యాదులకంటె ముందు పొంది వర్ణించుట ప్రభావతికి గల సందేహము బాపి చెరుపరాని ప్రేమ ముద్రవేయుటకు. పిమ్మట వానినిగూర్చి చెప్పుమని వారిచే పలుసార్లు బ్రతిమాలించుకొనుటయు, వనిత వక్రతచే కొంచెముకొంచెముగా వతని గూర్చి నూతించి చెప్పుటయు ప్రద్యుమ్నునిపై నామె ప్రేమవృద్ధి నొందించుటకు దక్కఁ వేఱొండు గాదు. ప్రభావతి చిత్రఫలకమునందున్న పురుషునికంటెనాడు కలవని యుటంగినది. లేశవును పట్టుపడేనియును రుక్మిణీ గుమారుని తెలిసికొన్నది. ఆమెకు సంతోషమునకు సాత్త్వికక్కఁటిల్లినది. మనసిగ్గుచే ముఖపద్మంబువికసించినది.

"శా. సంతోషం బప్పు డాత్మ పిక్కఁటిలుచున్
  సర్వాంగమ్మంజైన శాలి
 కాంతర్భాగముఁ బట్టజాలక విలిం
  పారాతి రాటిల్ల నన్
 క్యంతంబు న్వికసిల్లఁ జేసె ముఖప
  ద్మంబు న్దగ్గినాళికఁ ద
 క్కాంతారత్న మెనర్చెనట్టి యతనిఁ
  బ్రాణాత్మ మనన్మ్రోయుచున్.

రాగవల్లరి నామె నిక నాందోళనము మాను మన్నది. ప్రభావతికి యిదివరకు గల నాందోళనము పోయి వేఱుకొల్లు విరహము వచ్చినది. ఆ విరహము నోర్వ నుదిమనే.

ఉ. "ఏమిబయున్న నిచ్చ నగ
  హోతుఁడు గన్గొని చిన్నగాననై
 యోనగవర్ణగాంచి యను
  దైవత దాక్షిణ్యశోభకన్న జో
 డైనది యోనిలోన నతి
  యోక్తికి చెల్లెను కాపునం దిలం
 బైన వదింపఁ గావున
  నాతనితొద్దఁ బ్రసక్తి వెంబడిన్"

క. "వచియించిననొఁ గాదను
 వచనంబు దేమియును మనుపక యుండెనతఁ".

దనగానే ప్రభావతి మనస్సు నిశ్చయించుకొన్నది. నిరాశ చెందినది, ఇట్లు నిరాశఁ జెందియుంట ప్రాప్తిగల విరహాంగనకు నేలోక కారణంబు గలదు. ప్రభావతికిగల ప్రేమనొక్కఁ లోతు గనుగొంటకే యటుచేసినది. నామెతో నింక చేరవలసినమాట నిశ్చయమని మగవిగా నూహించినది. కాని ప్రభావతి వినక తండ్రి యిదివరకు కొన్నిపటములు స్వయంవరము ప్రకటింప జూచెనినియు, వలచి రాబోవు మారెవరు తనమది చిక్కలేదనియు, ప్రద్యుమ్నుని దక్కఁ నొండెవరిని భర్తగా నొల్లననియు, నాతఁడు విముఖుండైన మరణమే తుది శరణమని, కృతనిశ్చయముతో బల్కెను. విరహావస్థయందు ప్రాణత్యాగప్రయత్నమాధికిదనియు స్త్రీలంతటి సాహసులనియు నెఱింగిన శుచిముఖి మాటల నామె కాళ్ళ చిగుర్చుటకు,

చ. "మదిత మిఖాదఁ గొన్ని దెస
  మాటలుపల్కితి నీవునమ్ము, మే
 నిది ధవమీను శిత్తునప్పు
  డెమిపరోక్షన మాటఁపుల్కుడో
 సుదతి దయుఁ గానియును కఁ
  జాతము శాశక రూపవైభవా
 భ్యుదయము విఱ్కచెన్ బ్రియుఁడు
  పూనియుకెంతు విరాళియించెదన్"

అని చెప్పి సరస్వతీ బ్రహ్మల ప్రణయకలహం పు కథచే నామె విశాల పోఁగొట్టెను. ప్రభావతికి నాతల సంతోషము పొందినది. విరహము సముద్ర కెరటములవలె పొంగి పొర్లుచున్నది. ఆ తరుణము నకు ప్రద్యుమ్నుని లేఖ గాక యున్న శుచిముఖి యైన నను నా మొగ్గనోదార్చి యుండెడిదో! ఎంతవా త్స్యాయని గలిగినను నా మదన సాన్నిధ్యము ప్రద్యుమ్ను నితో తాను గాంచిన శుచిముఖి యన్న మాటలవల్లనే కలుగును

అని ప్రభావతి నుడివెను స్మయము. ఆమె విరహ వివేచన మింత బాలగా వర్ణింపబడిన దని ఈ సా హసింపజాలము.

ప్రభావతి విరహవర్ణనము ప్రాముఖ్యత

ఈ వర్ణనము కావ్యలోనే యితరవర్ణనములవలె కా గా చేయుటకు తోడ్పడినది. అవి ప్రద్యుమ్న ప్రాతవర్ణనము. శుచిముఖి యొక్క ప్రౌఢతవర్ణ నము. సరస్వతీ బ్రహ్మల గూర్చిన యితిహాస వర్ణన ము. ఇవి వానిలో వని రసవంతములై ప్రభావతి ప్రేమను, విరహము వృద్ధిపొందించుటకు తోడ్పడి యోగ్యవర్ణనమునకు నూతన మగు వెలుగు గూర్చినవి. ఈ వర్ణనముల వల్లనే ప్రభావతి విరహవర్ణనము పుష్టి నొందినది. ఇతర ప్రబంధములలోని విరహవర్ణనము లు చదివినవారు ఈ విరహవర్ణనము శ్రోత్రపర్వముగ గ్రహింపక మానరు. మెచ్చుకొనెదరు. ఈ వర్ణనము నకు వరలకు కథయందలి యాసక్తి తుదిముట్టు మట్టెం ఐనది. ప్రభావతీప్రద్యుమ్నము పెంపవది యైన శుచిముఖి పా త్రము నాయకానాయకుల హృదయములను ప్రధాన ము చేసినది తోడ్పడమే. శుచిముఖి యొక్క ప్రౌఢ త్వము, వాక్చాతుర్యము నిది సూచించును. అంతః పురకన్యల యమాయకపు స్వభావము పీలికొసికొని వారిని మాయలలో పడ్రోయుటకును, వారిలకు గల ప్రౌఢత్వమును మించుటకును తగినది విద్యావిజ్ఞా నాంగు జోట్లు తిరుగుటవల్ల సంపాదించిన ప్రౌఢ త్వమే యని శుచిముఖి పాత్రచే ప్రధానమైన యీ వర్ణనమువలన స్పష్టము.

విజయవిలాసము

[నిడమర్తి సత్యనారాయణమూర్తిగారు]

(సారస్వతసమాజము)

పెద్దనాగ్యుని యనుకరణము ననుసరించి వెల్వడిన ప్రబంధములు పెక్కింటిలో నిది యొకటి. దేశచరిత్రమునకును వాఙ్మయచరిత్రకును మిక్కిలి దగ్గర సంబంధముకలదు. జాతియందున్నమూలమైన భావమునే సారస్వతము నందు ప్రతిఫలించును. రాజరాజనరేంద్రునిచే పెంపుబడిన స్వాతంత్ర్యపేక్ష నన్నయ భారతమునందు దుర్ఘటెను. రక్త స్వాతంత్ర్యాభిలాష పోతనార్యుని యందు వెలింగెను. కృష్ణదేవరాయ విజయదుందుభి మనుచరిత్రమునందు మ్రోగెను. తల్లికోట యుద్ధానంతరము అవి శుష్కతేజము డిందెను. ఆంధ్రుల కేవలము విలాసలాలసులైరి. ఆభావముతే తరువాత వచ్చిన సారస్వతమునందు పొడచూపెను. రాధికాసాంత్వనము తారాశశాంకము నీకోవలోనివి.

పైగాలి విజయవిలాసమునకు గూడ సోకి నది. అందుగల మూడాశ్వాసములలోను మూడుపా ళ్ళవైగా నాయకానాయకుల అంగవర్ణనముతో నిండిపోయినది. తన వర్ణనా సామర్థ్యముచే గవితా వ్యాను నందలి స్వాగ్రములను మన కళ్లెదుట నిలువ వలెను. అంతమాత్ర మున నాతడు భావాతిశయముతో వానిని పరిశీలించి మన యెదుట ప్రదర్శింప గూడదను కవి గాదు నాయికసుందరమునుసంతోషపరచుటకుట్టిని అప్రయత్నముగ వాడినాడు. వానిని తద్వారకృతిత్వనిందు మాటలలో కని మనకేమియు నగును. అతని ప్రతికిని సామునుసిద్ధప్రతికిని భేదమెంతేని కలదు. కకకణాత్యా హాయి చెప్పగా నంతియెను. కాని అది హద్దుమీర రాదు. అతి శైథిల్యకథనములనపలను. విపుల ముష్టికముకు గల సంబంధము తెలిసి స్పష్టముగను నిరంతరము నిలనీయుండును.

విజయవిలాసమున నడించిన పెంకూరికొంక టకవి యూనివయమున వెనుకబడియున్నాడు. అతని వర్ణనలు నితిగారిని. కేవలము వానిసౌందర్యము ను ద్యప్తిపరుచుటానుదున్నట్లెతడు కల్పించును. విజ యవిలాసం దాతను గొప్పగనాను లను చిత్రించలేదు. పతివ్రతలగు సుభద్ర మొయామలయొక్క దేహము

నంహ సూసిమోపగల యంతమాత్రము వాతని ద్రష్టికి మరుగయి యుండలేదు. ఆ సంగతి మనకు జెప్పుట యందు గూడ వాతడు వెనుదీయలేదు. ఇట్టి గతులు మెన్నదగినవి కావు. దాగొను విగ్గనస్త్రీలకు పూ రిపుబొమ్మలను జూచి యిపనైన అహహా! యని యా నందింపగలరా?

వర్ణన లందట్టి వ్రీడాకరము లుండుటచే గాక ణాము పడిదివర్ణనమునందు కవికి సామర్థ్యము తక్కు వగుటయే విజయుడు నాయకుడు. ఉలూచిని వలమ టనో వాతని చరిత్ర ప్రారంభింపబడి సుభద్రా వివా హమూడుటతో సంతరించెను. కవి స్వయముగ జెప్పుచున్నచో వాతని చెప్పుటల వలన విజయుడు నాయకత్వమున కర్హుడనుటకు తగిన సాహసకార్య ములను జేసియుండలేదు. తీర్థాటనమునకై బయలు దేరి వలపులలో జిక్కెను. అట్లు వలచిన దొక రిద్ద రి కాదు. ముగ్గురిని. ఆరంభోద్రేకము గాక అతని కొకరిమీదను గూడ నిజమగు ప్రేమ యున్నట్లు కాన్పించదు. ఉలూచిని చేపట్టి ఆమె గర్భవతియైన యనంతర మామెను వదలివెళ్ళెను. పాండ్యరాజసుత ను గూడ నాతడు డంతియె జేసెను. ఆ ప్రాంతమునందు వికుట మాత్ర మాతనిస్థైర్యమును దెలియజేయుచున్నది. కవిమాత్రము అర్జునుడు పౌరుషశాలి, ధార్మికుడు, వినయాన్వితుడు, సమస్తజనసమ్మతుడు అని చెప్పినా డు. అట్టి గుణములను బయలుపుచేయగల కార్యముల నేమియు నతడు చేసియుండలేదు. ఇటులే గదుని పాత్రము నీరసముగనున్నది. సుభద్రను వర్ణించుట లో నాతడు శ్రమ మొనరించెను.

ఇక నీతని స్త్రీలను జూతము. ఇందు సుభద్ర ముఖ్యము. ఈమెనే పాండవమధ్యము డెక్కువగా ప్రేమించెను. మిగిలినవా రతనికి త్రోవలో నెదురైన వారి వంటివారు. సుభద్ర ననుదోయి మొదలు మె రుగుటారువరకును మనకు తెలియని దేమియును లేదు. కీరమును మధ్యవర్తిగ గ్రహించి యామె యర్జునున కొసంగిన యుత్తరములు ఉత్తమాంగనలకు సహజమగు సిగ్గునందు కొరవడి యున్నవి. కాని యర్జునునియం దున్న కోరిక పాటామెయందు లేదు. ఆమె నిగ్ర హము కలది. ముద్దు రచించిన మోహన విగ్రహము మాత్రమే కాక ఆమె సమయమును నెరిగి వర్తించు తేని నడువు కౌశల్యముకలది. మిగిలిన స్త్రీలయందు గుణము లైనను గానరావు. ఉలూచి తనతని గాఢముగ ప్రే మించి ఆతని [illegible] సాహసము [illegible] యతి విని [illegible] లోకమునకు [illegible] యమ్మయు ఇటులే యితని స్త్రీ [illegible] భేదా తమునందు [illegible] సుభద్రను బడిక టెంటిలోనకొనిపోయి [illegible] వారిద్దరితో గాడిన యాక్రింది వాక్యములు [illegible] కలవు.

కం. తోటల బింగాధర కని

మాటిన విద్యుచనుదోయి-మాపేశ దిశ్.

ఇంతవరకును వెంకటకవి లోపములను మా త్రమే చూచితిమి. అతనియందు గల లోపములు చాల ముఖ్యమైనవి. అయిన నాంధ్రలోక మాతని కావ్యమును రుచితో జదువుచున్నారు. దానికి దగిన సుగుణము లిందేమి యుండెనో చూతము. భావము భాష రెండును కావ్యమున కలంకారములు. వెంకట కవి భాష సలలితమైనది. అది కఠినము గాదు. పటిమ లేనంత సులభమును గాదు. నేటయగు మాటలు రుచి యగు విధముగ కూర్పబడినవి. ఒకే మాటను రెండర్థము లీయుటలో నితడు పింగళి సూరన్నవలె మిక్కిలి నేర్పరి.

తే. మంచిమగడు వలయునంచు గోరుచుమండె
మంచిమగడు గద్ద మధువసుతుడు
మనసుభద్ర సుకృత మహిమ యేమనవచ్చు
మనసు భద్రమయ్యె-మనకు నెల్ల.

ఈతని మాట లప్రయత్నముగ దమతమ స్థాన ములలోనికి జారినట్లు కాన్పించును. భావదారిద్ర్యము హెచ్చినకొలదిని భాషాకాఠిన్యము హెచ్చుచొచ్చినది. కాని యితడాలోపమునకు లొంగలేదు. ఇతని కాల మున రఘునాథ రాయలి యాస్థానము నలంకరించిన వారిలో కొందరితో బోల్చిచూచినచో నితనియందలి లోపము లంతగా లోపములవలె గాన్పించవు.

కవి ఒకకాలమునకు గాని, దేశమునకు గాని జెందినవాడు కాదు. అతనియందు సత్యము ప్రతిఫ లించును. అది దేశకాలములకతీతమైనది. అట్టివారితో పోల్చి చూచినచో వెంకటకవిని స్త్రై కాదనుచున్నారము.

అన్నగారు అభరణభూషితస్రై అనేక మంది స్త్రీలతో వచ్చేసరిక్కి రాజుమనస్సు నిలుపలేక మోహపడెను గనుక నెత్తి కొట్టింది. అతర్వాతను దేహం అంతా వుక్కిరాయులంగా పొక్కులు పోక్కి మూడు దినములకు గతించినారు. యితవాల్లుఘటించ్గారు దేహం చాలిస్తావనగా ముందు తీసిమూస్తే "యింకా బ్రతికివున్నాను సుండీ, మామయ్యగారూ" అనేటప్పటిక్కి భయపడి యేవరూ వచ్చిన కొండుదినములు దాకా దగ్గిరక్కువచ్చి చూచినారు కారు. ఆతర్వాత మూడి యివతలవచ్చి సకలసంతనులతోటే లక్షానదివేలరాణువతోనూ తీసుకుపోయి దహనం చేసినారు. యీరాజు బహు ధర్మాత్ముడు. యింక రాజు యిటు భూమిమీద పుట్టబోడు. క్షాత్రవంతానిక్కి యేమి చెరుపుక్కు యేమి సాంచత్యానిక్కి యేమి క్రిందటి యీయన వంశస్థులు అయినరాజులు యింతమాత్రపువారు కారు. యీరాజు చేసినపని జగపతిరాజు నేరక్కుపోయి విరోధంతనతో చేసినందున్న అతన్ని కొట్టి పారవేసినారు.

తదనంతరం అంకాపల్లి జమీందారుడు రామభద్రపాయకరాయనింగారు (కాకర్లపూడివారు. కు (తిమ్మడు) బుర్రా బుచ్చన్నగారున్నూ, ఆలోచన చేసి వచ్చివారు రాయజగపతిరాజుగారియొక్క క్షోభతగిలి ఆనందరాజుగారు యిట్లా అల్పాయువుగా పోయినారు. లేకపోతే యింతపని పుట్టదు. యిక నైనా వారిసంస్థానం ముందరిక్కి వచ్చును. లేకుంటే యీలాగంటి దుర్న్యాయపుచావులు ప్రభువులక్కు సంభవించును. యిదిగాక్కు యీజగపతిరాజు చిన్నవాడై వున్నప్పుడు, తురక్కుల ఖయిదులో వుండగా, మారాజుగారున్ను మేమున్ను స్థలమంతా రాంగాలు చేసి ఖయిదు వదలించి తెచ్చి పట్టం కట్టినాము. అదిగనుక్కు యీసమస్థానమున్ను మనసంస్థానము వంటిది కాని అన్యత్రా కాదని జగపతిరాజు కొమార్డు తిమ్మరాజు పూసపాటివారి ఖయిదులో వుండగా తొలగిసపోయీలాక్కు యిటువంటి వారితాలూకు మంతుక్కను రాణువవాళ్ళు యీసారాపేటి వీరరాజును తీసుకుపోయి పట్టంకట్టుకొమ్మనుమని శెలవ్వయిచ్చిరి గనుక వచ్చినాయిటువారితో ఆ వారు పటుకి దొంగతనంగా తీసుకుపోయి పట్టం కట్టుతున్నారు. అ॥ బుర్రా బుచ్చన్నగారు విజయనగరంవచ్చి పెదవిజయరామరాజుగారి భార్య చంద్రయ్యగారితోను యీ సంగతులు యావత్తు అగపచ్చి వుభయులు కొంత చిత్తభ్రాంతు దుఃఖోపశమనం చేసుకొని తిరిగి సంస్థానం నిశ్చయత్నకృత్యం చేసుకోవలెను అని విచారించుకొని శాళ్లపాలెంలో పూసపాటివారి జ్ఞాతి రామభద్రరాజుక్కు కొమారుడు వున్నాడు. అతన్ని తీసుకువచ్చి పట్టంకట్టుమనిన్ని యీ ఆనందరాజు బ్రతుకు విశ్వంభరేనన్ని చెప్పి రాజుగారు బొబ్బిలిమీదకు లడాయిక పొయ్యేటప్పుడు "బ్రాహ్మణులకు అగ్రహారాలు చేయించి యిచ్చి యిక నేను రావడంలేదని పోయినారు. అందుక్కు సరిగానే దైవయోగములు తటస్థమైనవి. ఆ చిన్నవాన్ని తీసుకువచ్చి పట్టం కట్టుమని" చంద్రయ్యగారు బుర్రా బుచ్చన్నగారితో చెప్పిరి. గనుక బుర్రా బుచ్చన్నగారు నాతోను నున్న యిదేవరసగా రాజుగారు శెలవు యిచ్చినారని వుభయులున్నూ విచారించి సకలసలతనులతోటి శాళ్లపాలెం పోయి అక్కడుంటూ యున్న చిన్నవిజయరామరాజుగారిని అంబారీమీద యెక్కించుకొని విజయనగరం తీసుకువచ్చి వుంచుకున్నంతలో హయిదరాబాదునుంచి నిజాముల్ ముల్కువారు యీలోగయినం ఆనందరాజుగారి పరాక్రమమున్ను గజాతికెయములున్ను విని మాడవచ్చిన సైన్యసమేతంగా రాజమహేంద్రంవద్దకు వచ్చేసరిక్కి ఆనందరాజు గతించినందున్న గోదావరి చూస్తూ వదినవములు అక్కడ వుండిరి గనుక అవర్తమానం తెప్పించుకొని చంద్రయ్యగారున్ను బుర్రా బుచ్చన్నగారున్ను చంద్రయ్యగారి తమ్ముడు చింతలపాటి సీతారామరాజున్ను వకీలు గుండాల అప్పాజీరాయుడున్ను మరికొందరు సరదార్లును కూడా వెంటబెట్టుకుని యీవిజయరామరాజు అనే కుర్రవాన్ని తీసుకొని రాజమహేంద్రవరం వచ్చి నిజాముల్ ముల్కువారి దర్శనం చేసు

నిరమను పట్టించుకొపోయిన వజ్రపు యీవార్తు కుజ దాయించి తమకిష్టసుఖాలు మననిచేస్తూని ఆనందరాజుగారి చర్యలున్నూ పెదవిజయరామరాజుగారి చర్యలున్ను బొబ్బిలిదగ్గర విజయరామరాజుగారు పోయినసంగతిన్ని యిత్యాదికష్టాలు నూవత్తు అనుభవించుకొని యీ చిన్నవాడ్కి పట్టంకట్టించవలెనని మననిచేసుకొన్నంతలో నిజాముల్ ముల్కువారు శలవుయిచ్చినమాట "మీరు బహుదినముల నుంచి జమాబందీ యిచ్చినవారు కారు. యిదిన్నీ కాక ఆనందరాజు వాయినతారాజముమీదికి వస్తానని ఆ వాయిదాపెట్టి మేము యీసంవత్సరము విస్తారం సేన్యాని రావడం అయ్యింది. మీరుయిచ్చే పేష్కష్ మాకు వకరోజు ఖర్చుకు చాలదు. మీవల్ల మాకు అనేకఖర్చులు తగులుతుందిగనుక సంస్థానం యివ్వడాన్కినిమిత్తంలేదు. పాదుషామని పూర్వగా తెలియజెప్పినారు ఆమాటలు చంద్రయ్యగారు అను పల్కుతున్నమాటలు ఆనందగజపతి యెవన్ని స్వాధీనాన్కి రాలేదు. యిదిగాక పెద్దాపురం జమీందారుడు జగపతిరాజు మా మేనకోడలి కుమారుడు వీరికి అడ్డీపాలుస్వనుదినముల (A .D. 1759) లో బహుశవాయిదావచ్చిన యిక్కింద్రడి తిమ్మరాజుగార్ని చంపించినారు అప్పుడు వీరి స్త్రీలు యావత్తున్నుపాలు చిమ్ముపెట్టుకొనినారుగనుక యీచిన్నవాడు యేడాది శిశువై యితనుమాత్రం మిగిలి గుఱ్ఱాల భాగములో వుండగా విస్తారం అర్ధంన్యాయంచేసి మూర్తిలచేత యీ చిన్నవాణ్ని తెప్పించి పట్టంకట్టి పెళ్లిచేసి వుంచి తిరిగి సంస్థానం నిల్పుతీసి రాజుగారు బొబ్బిలిదగ్గర పోయినతరువాత ఆనందరాజు మేము చేసినపనికి హస్తంతోక జగపతిరాజును హతంచేసినారు గనుక అతని భార్యాసహగమనంచేసింది. యీ చిన్నది యిరువై సంవత్సరములది. ఆ చిన్నవాడికి యిరవైరెండు సంవత్సరములు. యీభార్యాభర్తల అనుకూలం యెంతంతకాలం యీతీరున నుండేవారిని భూమిమీద వుంచకుండా లయపర్చినందున్ను ఆ చిన్నది సహగమనం చేసేటప్పుడు మాకు సంభవించిన గతి. యీ ఆనంద రాజును మూడునెలల నాటికి సంభవించును గాక అని శాపం యిచ్చి అగ్నిప్రవేశము అయినది. ఆ శాపం తప్పక యితను శక్తిప్రాణాలుచేసి ఆదేవత [illegible] వచ్చి పరలోకాన్కి పోయినారు. యితని భార్యలిద్దర్ను సహగమనంచేసినారు. యీతీరున మనుష్యుల నంహరించి దుఃఖప్రాప్తులచేసి, దినదినం వారికిన్ని నేరస్థులు అయిపోయినారు. ఆయన చేసినవి యిటు మీరిలా ని పం వుంచవద్దు. యింతేసి మీరు సర్కారులు మీరు తెలియజేయుచున్నారని గనుక మీరు మాకు త్వరగా శలవు యిచ్చి పంపించవలసినది. యిదిగాక (పట్టం కట్టుతాము) మాకు ఖర్చులకున్ను తమ్మునివారి అను పర్వుకంటే మాజమాబందీ బాకీ హైరమున్నూ తాలు జమాబందిన్ని యిచ్చి యింతవరకు వసూలుపడవలసిన సంవత్సరములు యిప్పటికి [illegible] అప్పుడు దాఖలు చేసేటట్టుగను అయితే యీ చిన్నవాన్కి పట్టాభిషేకం చేస్తామని నిజాముల్ ముల్కుగారు శలవు యిచ్చి అర్థసంగ్రహం చేయవలెను. నేటి యిచ్చేది లేదని చెప్పితే అప్పుడు బుర్రా యిన్నగారు బాకీవున్న అర్జాన్కి సాహుకారుజమీ యిచ్చి, [illegible] సంవత్సరములకు [illegible] నే వచ్చి ఆమాటలకు నిజాముల్ ముల్కువారు సమ్మతించి యీవిజయరామరాజుగార్కి పట్టంకట్టి తోవలమీద కూర్చుండబెట్టుకొని, శిరపావు యిచ్చింది, అనేకదినములు రాజ్యాంగం చేస్తారని ఆశీర్వచనంచేసి పంపించినారు. ఆనాటికి విజయరామరాజుగారు యీ మహోన్నతపదవికి యీయన [illegible] అయినారు. అక్కడనుంచి బుర్రా యిన్నన్నగారున్ను చంద్రయ్యగారున్ను చిలకలపాటి నీలాద్రిరాజుగారున్ను సింహాద్రిరాజున్ను తిరిమల్ సరదార్లు మొదలయినవారు విజయనగరం వస్తూ దారిలో పెద్దాపురంన్ను జగపతిరాజు కుమార్డు తిమ్మరాజుగారిని మారి పరామర్శచేసి అక్కడనుంచి విజయనగరం ప్రవేశించి విజయరామరాజుగార్ని చేతపట్టుకొని చంద్రయ్యగారున్ను బుర్రా యిన్నన్నగారున్ను సీతారామరాజుగార్ని [illegible] కొట్టి సకలతిర్వతనులు జయ [illegible]

వున్నంతట్లో సీతారామరాజుగారు చంద్రయ్యగార్కి వర్తమానం పంపించినది యేమంటే "అనంతరాజపతి మహారాజులంగార్కి మేము దివానము చేసినాము మూడికలు నా చాకరి యిచ్చినారు. యేండ్లను నేను పెద్దవాణ్ని రాజ్యాధిపత్యం నేను చేయవలసినది. అట్లా గాకుండా నాకంటె చిన్నవాణ్ని తెచ్చి మీరు రాజ్యాభిషేకం, యిది మీకు ధర్మం కాదు. అని ఖబురుపంపిస్తే తిరుగా చంద్రయ్యగారు చెప్పి అంపిన వచనం అనంతరాజపతి మాకు భావగారి కొమారుడు అని పెంచుకున్నారు అతన్ని రాజ్యాం చేసేటందుకు ప్రాప్తి [illegible] మహారాజులు ము తము బ్రతుకుండి బొబ్బిలికద్దెగోయిన మహారాజులు గారున్నూ [illegible]. మేము [illegible]. అనంతరాజుగారు వృద్ధుగా యిక్కడ పెంపుడు [illegible] అనుభూతం కాలేదు యిప్పటికి [illegible] న్నాము పెద్ద రాజులుగారు [illegible] కల్గ యిచ్చిన సాగతులు అనంతరాజు బ్రతుకు నిశ్చయం లేదు. మేమున్నూ బొబ్బిలివారికి లడాయి వేసినాము. తిరుగా యీపాట [illegible]. మాకున్నూ అరవై సంవత్సరములు వుండి గండ్రదినములు దగ్గరకు వచ్చినవి. అందాలు అగ్రహారాలు చేసి యిచ్చి మహా పుణ్యయం చేసుకొని మా యీ సంవత్సరములు పర్యంతే. యిస్తానాన్కి అధిపతి అనంతరాజు తిరువంతరం అతన్ని గండం తప్పించు [illegible] యీసు బ్రతకక పోతాడా! శ్లో॥ తాళ్లనాటెంకలో రామచంద్రరాజు కొడుకు చిన్నవాడు వున్నాడు. అతన్ని పెంచు కొమ్మనుము. అని శెలవు యిచ్చి మరిపోయినారు. యిచ్చింటికి యెవర్ని అధికారం యిచ్చినా బొబ్బిలి దగ్గరపోయి మహారాజు పెద్దవాని అనంతరాజు మొదలైన్నవారు పెద్దలుగారు అనంతరాజా పెత్తనం వున్నంతసేపు అనుభవించేటందుకు స్వతంత్రుడు కాని నక్కిరి దేశాలు యిచ్చేదానికి స్వతంత్రుడు కాడు. యింటిగాక దివాణాన్కి జమాబందీ లెఖలు అయ్యేక చేసేస్తుకు అమ్మవారు. యిప్పుడు మేము మొగాలు భేద మేము సంవత్సరముకు జమాబందీ కట్టి వతిర్యాగిను [illegible] యిన్నాళ్లు దరువచ్చి అనుచరులైనామని పట్టెపట్టి యిన్ని కమా మీరువుండగా అనంతరాజుగారు మాకు దేశాలు యిచ్చినారు మేము రాజాంగం చేసుకుంటూ వుని వస్తే యిట్లా అనుకూలం అవుతుంది. ఇన్ని కార్యం త్యాగం చేసినారన్న మాటవున్నట్టయితే యెక్కడనను నా వశం (గ్రామం మొఖాసాయిచ్చిస్తారు సుఖంగా అనుభవిస్తావుండండి. అని కబురు అంపించినారు. అప్పుడున్నూ సీతారామరాజుగారు సమ్మతించక పోయినారు యెక్కడికి పనూరిచేసేవారు గన్నూ [illegible] చంద్రయ్యగారు చిన్నతిమ్మ మను గుండాలు అప్పాజీరావు యిన్ని పిలిపించి కొట్టి గావలెనన్నాని శెలవు యిచ్చినంతట్లో మీరు దండు సూర్యం కూచ్చి సీతారామరాజు యెక్కడ వున్నా కొట్టవలెనన్నాని మన్నెగాండ్లకు తాఖీదులు (వాసి తమకున్న దండు కూర్చి యెక్కడా రాకుండా కొట్టేనందు సీతారామరాజు యెక్కడ తలదాచరాకవుంది మరికొన్ని దినములున్నూ మన్యాళ్ళు జమీదారులవద్దకి పోయి యిక్కడ అనుకునే మాటలు మాయెమ్మకు రాజాంగం చేస్తావున్నాడు చిన్నవాడుగనుక చంద్రయ్యగారున్ను చింతలపాటివారున్ను మమ్ముల దగ్గరరాకుండా చేస్తావున్నారు అయితే నేమాయెను యెన్నటికయినను మేము యిద్దరమూ కలుసుకోకపోతామా వీరిని అందరిని తలలు కొట్టించకపోతామా యీప్రకారం రాసుకపోతే నా పేరు సీతారామరాజు కాదని మీసాలు గొన్నగూ నిండ్లనుభయమనుకూ వుండేవారు గనుక ఆ మన్యపు జమీందార్లదగ్గర కొంచెం గొప్ప ఖర్చుకు పుచ్చుకుంటూ సముఖాభి ఖర్చులు సేసుకుంటూ వుండేవారు. యింతలో చంద్రయ్యగారికి ఖబురు తెలిసు వేగం అతను యెక్కడవున్నాడో ఆ సమస్థానంమీదికి దండుమెత్తేవారు. అక్కడనుంచి మరివక సమస్థానంలోకి పారిపొయ్యేవారు అంతా గుండాల అప్పాజీరావుడు మన్యగాండ్లకు కాకీదులు (వ్రాసి సీతారామరాజును అప్పగించమంటే యెవరూ మా

సమస్థానంలోకి రావడంలేదు. పారిపోయినాడు అని చెప్పేవారుగాని యిక్కడ వున్నాడన్న మర్మం యేమిూ దారును చెప్పేవాడుకాదు. యెందు చేతనంటే యితను విజయరామరాజు గార్కి అన్న అవుతాడు. యిప్పుడు అనుచితం విచారించి మనం పట్టియిస్తే రేపు విజయరామరాజు గార్కి పూరా అధికారం వస్తే అప్పుడు నా అన్నగారిని పట్టియిచ్చినావా అని మనల అందరిని తలలు కొట్టించగలవాడని యెంచి అతన్ని పట్టియివ్వడం అనుకూలం కాదని భయంచేత చెప్పక యితని ఖుద్ధుఖరాముతులకు యిస్తూవుండేవారు. యిట్లా వున్నప్పటికి మరికొన్ని దినములక్కు సీతారామరాజుగారు విజయరామరాజు గారుమిాదు, బకిషీ కోట కిల్లేదారును అయిన సాగి నారాయణరాజును లోపు చేసుకొని తన సిబ్బందీతోటి విజయనగరం కోటలో ప్రవేశించినాడు. చంద్రయ్యగార్కి నారాయణరాజు యింత వంచన చేస్తాడని తెలియలేదు. బుర్రాబుచ్చన్న మొదలయిన్న వారికిన్ని తెలియలేదు. యీతీరున సీతారామరాజుగారు కోటలో ప్రవేశించి చంద్రయ్యగారు చినవిజయరామరాజు గారిని అన్నము తినిపిస్తూవుండగా ముద్దులాడుతూవుండగా ఆసమయంలో పోయి చంద్రయ్య చెయ్యిపట్టుకొని చిన్నవాణ్ని వదలమన్నాడు. అన్నం తినిపించనియ్యమని అనేక విధాలు చెప్పగా వినక యిద్దరినీ చెరివకయింట్లోను ఖయిదు చేయించినాడు. అటుతరువాత మనవి రిదొక్కడ వున్నవారిని అక్కడ ఖయిదు చేయించి అంతా బందోబస్తు చేస్కు సేయిుడాటాలలో బుర్రా బుచ్చన్నగారు మహాలుమిాదనుండివస్తే ఖయిదుచేయిస్తారని రాయింత్రింపర్యంతం దాకా కూర్చొన్న స్థలంనుంచి లేవక బాల్గుసిలక్కు భోజనంలేకుండా వున్నామని కలవుయిచ్చినారు. మరి పది దినములక్కు సీతారామరాజుగారు తమ పేర అజ్ఞలు వ్రాసి మన్యాలమిాదను పంపించి లడాయికి దేశావేయిస్తే దెబ్బలుతగులుతూవచ్చింది. అంతట యితను పేర్లాని యింటిక్కు భాగ్యవంతుడు విజయరామరాజుగాని తానుగాదని తెలిసినతర్వాత విజయరామరాజు పట్టపురాజున్నూ తాను దివాను యీ చొప్పున నిన్న యించేస్తూక్కని రాజాంగాలు తమ్ముడి పేరట వ్రాయించి తను దివానుగిరి చేస్తూవుండేవాడు. మరికొన్ని దినములక్కు తనకు అధికారం బలాక్కయిందిన తరువాత పళు రాజకొమాణ్ని పంపించి చెంద్రయ్యగారిని యీ రెండో పొడిచి రక్తం దిగువపడకుండా దూది పెట్టుమని ద్రోహం దింతచేసి పంపించేవరక్కు ఆరాజకొమాడ్డు యింట్లోకి ప్రవేశం చంద్రయ్యగారు అతన్ని నూచి, యేమి వచ్చినావు అని అడిగితే రాజుగారి కలవు అయింది అని అన్నాడు. అంతట ఆ మనిషి తెలసి అన్నమాటలు "నేను యెదురుగా నిలవబడి మాట్లాడలేను. వెనక్కు చేతులు కట్టుకొని వేళ్లు తూరుండగా (——) చేయుమని కలవు. వెనక తిర్గేవరకు ఆమె కల్వ యిచ్చిన ప్రకారం పొడిచి రక్తం భూమిమిాద పడకుండా దూదిత్రొక్కెను. ఈరీతిగా సీతారామరాజుగారు చంద్రయ్యగారిని చంపించినవా (రాయెను. యీసంగతి) విజయరామరాజుగారు ఖయిదులో వుండి విని (విచారపడక ధైర్యంతె) చ్చుకొని మాతృహత్య అని విచారించక చంద్రయ్యగారిని చంపించినవాణ్ని తిరుగా చంపకపోనని ప్రతిజ్ఞలు పలుకుతూ యుండగా యిటివిడివాకిలి దగ్గిరకు వచ్చి యిటువంటి ప్రజ్ఞలు పలికేనంత్తున్నా మిాప్రాణము మిాకి దక్కదు. అంతగాక మిారు కత్తితీసుకొనినరికితే యెందరిని నరుక్కుపోతారు. మిారొక్క రాణిన మిారు స్వాధీనం కాకుండా యున్నది. ఇప్పుడు త్వరపడేటందుక్కు సమయం కాదు. శాంతంపొందమని అనేక విధాల సమాదాయించి యీ రాజును బ్రతికింపడానిక్కు బహు దుర్ఘటం అయింది.

తదనంతరం అదివరక్కు అనంతరాజుగారి నాటి రాణువయావత్తు వున్నది. గనుక వీరికి జీతాలు యివ్వడానిక్కు అర్థం లేనందున రాజుగారి సరదార్లు అమిానుబదను హుసేనుబహాదరు అనేవారు ఇద్దరున్ను గురు వుండేవారు. వీరికి విస్తారం జీతం బాలుద్దు అర్థం కాకపోవడానిక్కు రాజువారు లక్ష్యంలేక్కు

ఆంధ్ర వాఙ్మయము

ప్రథమ భాగము

[మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు]

(గతసంచికానుబంధము)

వైకృతములలో 'కుక్కి, తూకి' యను రెండు పదములు గానవచ్చుచున్నవి. వానిలో మొదటిది [illegible] శాస్త్రిగారి లేఖనదోషమువలనఁ గలిగిన [illegible]. తూ సారాంశమే యని నమ్ముచున్నాము. దీనికి సరియగు [illegible] మెట్లుండెనో చూతము. తూకి (నెమలి) యూ ప్రసిద్ధపదము. ఇది తూఁగు ధాతువునుండి పుట్టినది గాఁ గనఁబడుచున్నది. ఈ ధాతు వెవ్వడు తమిళమున 'తూఁక్కు' కన్నడమున 'తూఁగు, తూఁగు' తెలుగున(1) 'తూఁగు' అను విధముగా నున్నది. తెలుఁగు కన్నడములలోని ధాతువులకు గ్రిందికి మీఁదికి కదులుట, ప్రక్కలకు ముందువెనుకలకు నూఁగుట, నిదచే దలయూఁగుట, కదలుట, తూనికవేయుట, యను నర్థములు సరిగా గానవచ్చుచున్నవి. వీనినుండి క్రమముగాఁ గన్నడమున తూఁకు, తూఁక, యనియుఁ, తెలుఁగున(2) తూఁకు, తూఁకము, తూనిక యనియును నామవాచకములు పుట్టినవి. నృత్యముచే గదలుట యను నర్థముగల తమిళములోని తూఁక్కు ధాతువునుండి 'తూఁక్కు' అనెడి నామరూపమునసే పుట్టినది. కన్నడములోఁ గూడ 'తూఁకిసు' ధాతువునకు నృత్యమర్థము. ఇందులకుఁ (3) గుమారవాల్మీకి గారామాయణమునఁ బ్రయోగము గనఁబడుచున్నది. దీనింబట్టి యుఁ బై తెలుఁగు కన్నడ ధాతువులు మొదట నర్థములు రెండును నృత్యవిన్యాసములను దెల్పుచుండుటం జేసియు సూత్రదళములోని [illegible] తువునకు నృత్యమే యర్థమనియును, నృత్యమునే యను పక్షి గావున నెమలికి 'తూఁకి' యనెడి పేరొదవఁ గలిగినదనియును వైకృతములోని తూఁకిపదము మూలద్రావిడములోనిదే యనియును [illegible] నున్నది. ఇఁకఁ బ్రాఁతపుస్తకములలో నెమలి యర్థమున నున్నదని [illegible] చెప్పిన 'తోకె' పదము నిప్పటి ద్రావిడభాషానిఘంటువులలోని దాని రూపాంతరములతోఁ బోల్చి చూతము.

తోకె (నెమలి) ప్రాఁతనిఘంటువులయందలి [illegible] పుస్తకములలోని పదము. ఇదియే క్రమముగాఁ (4) దమిళమున తోగై, (5) మలయాళమున 'తోక' కన్నడమున 'తోకె' తెలుఁగున (6) తోఁక యని మారినది. మొదటి మూఁడుభాషలలోని వానికి నాలవనియును ముఖ్యముగా (పింఛము) నెమలితోఁక యనియును నర్థము. (7) తెలుఁగు పదమునకు మాత్రము పుచ్ఛసామాన్యమర్థము. దీనింబట్టిమాడఁగా నృ

---

(1) దీనిలోని కరుసున్నవచ్చిన విధము ముందు తెలియును

(2) ప్రయోగములను బట్టి యీ రెండుపదములకుఁ దూనిక యను నర్థము గనఁబడుచున్నది. దీనంజేసి తెలుగునకు వచ్చిన తూఁగు ధాతువున కీయర్థము గూడఁ గలిగినదని తెలియుచున్నదియును. మూఁడుభాషలలోని పైధాతునామసామ్యమిదే నామము లీధాతువునుండి పుట్టినవని తెలుపుచున్నది. ఇట్లుండఁ [illegible] ములోఁ దూఁగు ధాతువునకుఁ దూనికయర్థము లేమికిని, ఈ రెండు పదములలో నరసున్న లేమికిని గారణమేమెరా యూహ్యము

(3) తూఁకెరె దివంగకనబ్రౌఢ్యయ, తోకెదరు [illegible] [illegible], [illegible] కాం. 6–44–52

(4-5) ఈపదముల యుచ్చారణము తోగ్గై, తోగ యనునట్లుగా నుండును.

(6) ఇందలి యరసున్నమాట ముందు తెలియును. (7) మా. కిట్టెలు దొరకన్నడనిఘంటువు.

త్యనుచేయుటను బట్టి 'తూకి' యనెడిపేరు గలిగినట్లే యందమై పెద్దదిగా నుండు పింఛము గలుగుటంబట్టి తోకయని పేరుగూడ నెమలికి మూలద్రవిడములోనే యుండియుండునని తెలియుచున్నది. ఇందు తూకిపదము క్రమముగా సామర్థ్యమును విడచి వృత్యము, కదలుట, యూగుట మున్నగు నర్థములకును, 'తోక' పదము నెమలితోఁక, తోకయను నర్థములకును దిగినది. తమిళకన్నడములలో తోకపదమునకు స్త్రీయనెడి యర్థము గూడఁ గలిగినది. ఇందు భ్రాంతిగా నెమలిచిహ్నమును స్మరింపనిది మన తెలుగే! అయినను దానితోఁకను మాత్రము వినుపక తెచ్చినది.

నెమలితోఁక యర్థము నసే తోఁకపద మిందుఁ దోఁకకు జన్మించి యర్థమునఁ బ్రత్యేకముగాఁ దన తోఁబుట్టువగు పురియను పదముండుటం గని తాను బహుపక్ష్యాదిపుచ్ఛసామాన్యవాచకమైనదని యూహింపవచ్చును. ఇఁక నిదెల్లయున నేమి? ఇంతవఱకుఁ జేసిన వర్చలవలన 'తూకి' పదము మూలద్రవిడములోనిదే యనియు దానంజేసి యాభాష బైబిలులోఁ జెప్పఁబడిన పూర్వకాలమున కెనకనే ద్రవిడదేశమున నెలకొని యున్నదనియు నమ్మవచ్చును.

ఇంక నిట్లే మఱికొన్ని శబ్దప్రమాణములు గలవు గాని వానినెల్లనిం దుదాహరించుట గ్రంథవిస్తరమే గాక వేఱుగాదు. ఎట్లయినను మన వేదశాస్త్రాదు లన్నియుఁ గ్రీస్తుశకారంభమున కెంతయో మీఁదివో కొంచెము క్రిందివో యని పెట్టియూహలఁ బ్రకటించెడి కొంతమందివలెఁ గాక మఱికొందఱు విదేశీయులే ద్రవిడదేశము నందలి భాగములయిన యాంధ్రకర్ణాటాదులును గ్రీస్తుపూర్వము చిరకాలము నాఁటివే యని చెప్పుచుండగా మన రామాయణ మహాభారతము స్మృత్యాదులయందును పేర్కొనఁబడిన యాంధ్ర చోళ పాండ్యద్రవిడాదివిభక్తదేశముల భాషలకు మాతృకయగు ద్రవిడము ప్రాచీనమయినదని మనము విశ్వసించుట కాటంకమేమి? అయినను గొందఱు ప్రాచ్యపాశ్చాత్యులు తలచునట్లుగా రామాయణాదులలోని యాంధ్ర చోళ కేరళాది వర్ణనలు ప్రక్షిప్తములని వారి మతమునే మన మనుసరింపవలసి వచ్చినను ద్రావిడభాషల విభాగకాలము తరువాతదనునేమో కాని బైబిలులోని మంచి సూచనలచే మూలద్రవిడభాష యునికి మాత్రము క్రీస్తుపూర్వము వేయేండ్లకు వెనుకటిదే యనుట తప్పదు. కావునఁ గొందఱు మతమున రామాయణాదుల నసంగీకరించిన యాయ్యలకైన నాంధ్రకర్ణాటాదిదేశముల విభాగము మున్నె మనకొనిన కాలమునందుఁ గాకపోయినను, క్రీస్తుపూర్వము సప్తశతకములఁ దప్పని వాఁడగు పాణిన్యాచార్యుఁడును వారికంటెఁ దరువాతివాఁడగు కాత్యాయనుఁడును దమ వ్యాకరణవార్తికములలోఁ బేర్కొనిన కళింగ చోళ కేకయ కిష్కింధాది దాక్షిణాత్య దేశముల పేర్లను, కృష్ణాగోదావరీ తామ్రపర్ణ్యాదినదుల పేర్లను 2 పంచవటి సప్త గోదావర క్షేత్రముల పేర్లు

1 వృద్ధేత్కోసలాజాదాఞ్ఞ్యఙ్. 4-1-170. కంభోజాదిభ్య ఇతి వక్తవ్యం (చోళ కేరళాదులు గనాం… …) సింధుతక్షశిలాదిభ్యోఽణ్ 4-3-92—తక్షశిలాదిషు కిష్కింధా—సంఖ్యాపూర్వా నదీ గోదావరీభ్యాం … పంచనదం- సప్తగోదావరం—వరణాదిభ్యశ్చ. 4-2-82. తామ్రపర్ణీ—యనునా (వరణాదిగణము … …) ఇట్లెన్నో కలవు

2 ఇప్పుడు పంచవటి క్షేత్రము తంజావూరిమండలములోని తిరువాదిసప్తన దక్షేత్రము గోదావరీ మం…ములో ద్రాక్షారామము. ఈ యుదాహరణములు భట్టోజి దీక్షితులిచ్చినట్లు కనఁబడుచున్నను వా…చవలె కాత్యాయనుఁడు చూపినవే యనుట సత్యము. అతనికాలమునుండియు శాస్త్రపాఠకులు … నీయుదాహరణములు ఇచ్చుచున్నవి గావుననే భట్టోజియట్లుదహరించెను. ఆవార్తిక మీయుదాహరణములలో జన్మింపక పోయిన దానికి వేఱుగా నుపయోగమే లేదు. కావునఁ గాత్యాయనుఁ డాకాలపు … పేర్లు వచ్చినటుల నిశ్చయము.

యును మధురాది పురముల యొక్కయును సిద్ధములయిన సంస్కృతనామములు వారికెట్లు యార్యులిందరు పెంచిరని విస్పష్టముగా సాక్ష్యమిచ్చుచుండుటం జేసి క్రీస్తుశకమునకు మున్ను తొమ్మిదవ శతాబ్దంబుననో యెనిమిదవ శతాబ్దినో యార్యులీ ద్రవిడదేశమును నాక్రమించి యుండిరని యుక్క దరువాతనే మన తెలుగు దేశ్యము మాతృద్రవిడమునుండి వేఱుపడియుండునని మనము దానికాలము క్రీ. పూ. ఎనిమిదవశతాబ్దము కడపటిభాగమై యుండునని ముము స్థూలదృష్టిచే నిప్పటికి నిర్ణయించి యుంచినము. ఇది మొదలుగా నాంధ్రవంశ్యరాజులు మన దేశమును బాలనమారంభించిన కాలమునకుఁగా క్రీస్తుపూర్వము మూడవశతాబ్ది వఱకును మనదేశ్యభాష యిట్లుండి యుండునని యూహించుటకును గూడవలను గలుగమిం జేసి మాతృగర్భమునుండి వెడలివచ్చిన యిది యీ నాలుగువందల యేండ్లకాలము నాయకయుండ వయస్సుగా దీర్ఘశైశవావస్థ ననుభవించిన యీచిన్నపిల్లయై యుండెనని తలంతము. దేశమాంధ్రమై యుండఁగా దేశము నాంధ్రము నాదుకలో లేకుండెనని చెప్పుట పొసఁగదు గాని మా యవస్థలో దీని తొలిపలుకులు మనకిప్పుడు వినఁబడుట గాదుకదా? కొన్ని కారణములు లేకపోలేదు. ఆ కారణముల వివరించుట నేలవిడిచిన సామే యగును జనశ్రుతికై యుంచుక వ్రాసి చూతము.

సంస్కృతప్రాకృతములు స్వభాషలుగాఁగల యార్యులు దానినార్యభాష యని భావించెడి యీ దేశ్యమును సగముచేసి యాదరింపకుండుట సహజమే కదా? ఇఁక వారి కాకరమైన యీ దేశమును బాలింపవచ్చిన యాంధ్రవంశ్యరాజులును వారికి ముసుపటి వారును గూడఁ బ్రాకృతమే మాతృభాషగాఁ గలవారగుటచేతను, అది రాజకీయభాషగా నిందు సకల కార్యములు నెరవేఱుట కనువు గలుగుటచేతను వారికిఁ గూడ దీనివంకఁ జూచెడి యవకాశము గలుగకపోవుటయు సుసంగతమే. అట్టియెడ దీనికి నాదరూపము లెట్లు వచ్చును? తన జీవితకాలమంతయు వేదశాస్త్రపురాణములకే వినియోగించుచు నెప్పుడైన వ్రాసిన సంస్కృతగ్రంథములనే వ్రాయుచు నుండిన యార్యసంతతివారలపు గాదు విడవ సుమారు వేయేండ్ల పయిబడి కూడ నీదేశభాషలో గ్రంథము వ్రాయుట యుక్తము మని భావించిన వారుగాఁ గానవచ్చుటం జేసి వారు దీనిలో నాలుగుమాట లెందును వ్రాసిన పాపమును గట్టికొనలేదు. ఇఁక సకల ప్రపంచము భాషాసేవచే నాగరకతఁ గాంచిన కాలములో నాంగ్లసామ్రాజ్యము నెలకొన్న సమయములోనే యాటంకములు లేని దినములలో మొన్న మొన్నటి వఱకు శూద్రజాతియాం దక్షరాభ్యాసమే యపురూపమగుట మనమే వీనులార విని కన్నులారఁ గాంచి యుండఁగా నక్కాలమున నిందలి ప్రాకృతకావ్యములకు వ్రాయఁ జదువ నెవరుండెడివో యడిగెడి దేమి చెప్పెడి దేమి? ఇది యిట్లుండఁ నప్పటి యార్యులిందలి వారితో నీ దేశ్యమున మాటలాడుచుండినను వారి ప్రాకృతపు మాటలు తఱచుగా వ్యవహారమునఁ బ్రవేశము జేసి దేశ్యపదములు చాలవఱకుఁ దొలఁగుటయును వాని స్థానంబులఁ బ్రాకృతపదము లాక్రమించుటయుఁ గూడ ముమ్మాటికి జరిగిన దని చెప్పవచ్చును. కావుననే తన తల్లినుండి యీ దేశ్యము తెచ్చికొనిన కొన్ని మాటలను మాత్రముగాఁ దద్భవముతో విడనమ్మిట సంభవించినది. ఇందులకుఁ గొన్ని యుదాహరణములు చూడుఁడు. మట్టి, మన్ను, గోడ, కత్తి, గొడ్డలి, తివ్వె, అద్దము, ప్రొద్దు, తాడు, కాలు మొదలగు ననేక శబ్దములు తద్భవములని మనవైయాకరణులు వక్కాణించుటంజేసి నిత్యవ్యవహారములో నుండఁదగిన యీపదముల యర్థముం దెలుప దేశ్యమే లేదని చెప్పవలసి యున్నది. ఇంతయేల? స్త్రీపురుష సామాన్య వాచకముగా మనుష్యార్థకమైన మానిసి యనెడి శబ్దమే కాక దేశ్యమే కానరాకున్నది. చూచితిరా! మాతృస్తన్యమును విడిచిన యిందలి యీ కసుగందు బాస పోషకసాధనములఁ గలిగిన యీ జబ్బుచేఁ దన తొంటిరూపమును జాలవఱకుఁ గోలుపోయి